




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 129 | ది. 20-7-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 129 | Date : 20-7-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


# వయస్సు కాదు.. అసమర్థతే కారణమా..?

● ప్రధాని మోదీపై సంఘ్‌లో అసమ్మతి, అసంతృప్తి ● 75 ఏండ్లు.. బయటకు చెప్తున్న సాకు మాత్రమే!

● సంఘ్-మోదీ సంక్షోభంపై కాలమిస్ట్ సంజయ్ కే ఝా



**న్యూఢిల్లీ,జూలై 19 (వార్తాప్రభ) :** ఆరెస్సెస్-బీజేపీలు ఒకవేళ మోదీ స్థానంలో వేరొకరిని తెచ్చిపెట్టాలనుకుంటే.. వాస్తవికత, వ్యూహాత్మక దృక్కోణంతో లెక్కలు వేసుకుంటాయి. మోదీ ఇన్నాళ్లు నిలబెట్టుకుంటూ వస్తున్న ఇమేజ్ కూలిపోయిన నేపథ్యంలో ఇప్పుడు వారికి ఆయన అవసరం లేదు.నరేంద్ర మోదీని ఆయన వయస్సు కారణంగా ప్రధాని పదవి నుంచి తొలగించనున్నారనే ఒక బోగస్ చర్చ రాజకీయ వర్గాలు, సోషల్ మీడియా, మీడియాలో గత కొన్ని వారాలుగా విస్తృతంగా జరుగుతున్నది. ప్రధానిగా మోదీ కొనసాగడమనేది అనేది అతని వయస్సుతో ముడిపడి ఉందనే తప్పుడు ఊహాగానాల ఆధారంగా ఈ చర్చ నడుస్తున్నది. ఆరెస్సెస్, బీజేపీలు 75 ఏండ్ల రిటైర్‌మెంట్ నిబంధనను మోదీకి వర్తింపజేస్తాయనే ఆశ.. ఆరెస్సెస్ సూత్రాలను సరిగ్గా అర్థం చేసుకోలేని అవగాహన నుంచి పుట్టుకొచ్చింది. బీజేపీ కురువృద్ధులు లాల్ కృష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషిలను వయస్సు కారణంగా రాజకీయాల నుంచి తప్పించినట్టు చెప్తున్నప్పటికీ, వారిని పక్కన పెట్టడానికి అసలు కారణం మోదీ-షా ద్వయం గుత్తాధిపత్యంతో పొసగకపోవడమే. ఒకవేళ మోదీ స్థానాన్ని భర్తీ చేయాలనే ప్రణాళిక గనుక ఉంటే, ఆయన తమ భవిష్యత్తు కాదని ఆరెస్సెస్-బీజేపీ గ్రహించడమే అందుకు ప్రధానం కారణం. తాను ప్రస్తుతమున్న స్థితి నుంచి ఆయన తిరిగి పుంజుకోవడం దాదాపు అసాధ్యం.సంఘ్ పరివార్ ఇప్పుడు మోదీని ప్రధానిగా కొనసాగించడం కంటే అధికారాన్ని సుస్థిరం చేసుకోవడంపైనే ఎక్కువగా ఆసక్తి చూపుతుంది. మోదీ తన చరిష్మా, నియంత్రణను కోల్పోయారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సాధించడంలో బీజేపీ విఫలమవడం మోదీ ప్రజాదరణ తగ్గిందనడానికి స్పష్టమైన రుజువు. తనకు నచ్చిన వ్యక్తిని పార్టీ అధ్యక్షుడిగా నియమించలేకపోతున్నారు. ఇది ప్రభుత్వం, సంస్థపై అతని పూర్తి నియంత్రణ పట్ల సంఘ్ పరివార్‌లో ఉన్న అంతర్గత అసమ్మతికి నిదర్శనం. అమిత్ షా పరోక్ష ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు వీలుగా మోదీ మరో జేపీ నడ్డాను పార్టీపై రుద్దడానికి అనుమతించేందుకు ఆరెస్సెస్ సిద్ధంగా లేనట్టు తెలుస్తున్నది. 2014లో మోదీ స్వయంగా అమలు చేసిన 75 ఏండ్ల నిబంధన గురించి ఆరెస్సెస్‌లో చర్చ నిస్సందేహంగా జరుగుతున్నది. కానీ, అది ఆ నిబంధనకు కట్టుబడి ఉండాలన్న సంకల్పం కంటే ఆయనపై ఒత్తిడి తీసుకురావడానికి ఒక సాకు మాత్రమే. అయితే, మోదీ ఇమేజ్ మరింతగా దిగజారిన నేపథ్యంలో ఇప్పుడు ఆ చర్చ సాధ్యమైంది. రాజకీయ అభూత కల్పనల ఇమేజ్‌ను ఎలా రూపొందించారనే అంశంతో సంబంధం లేకుండా అది ఈరోజు కాకపోతే ఏదో ఒక రోజు బద్దల వడం ఖాయం. మోదీ ఇమేజ్ ఊహించిన దానికంటే ఎక్కువ కాలమే మనుగడ సాగించింది. పదకొండేండ్లు అనేది తక్కువ సమయమేమీ కాదు. నెరవేర్చని హామీలు, విస్మయపరిచే అబద్ధాలు, కాలం చెల్లిన ఆలోచనల మూలంగా అసాధారణమైన రాజకీయ ప్రక్రియ ప్రస్తుతం ధూళిలో కలిసిపోతున్నది. మోదీ ఏమిటనేది ఇప్పుడు తెలిసొచ్చింది. ఆయన నిజస్వరూపాన్ని ప్రజలు చూడగలుగుతున్నారు. అదే వాక్చాతుర్యం, అదే భాష, అవే ఉపమానాలు, అదే ట్రిక్‌ను పదే పదే వల్లె వేస్తుండటంతో అవి తమ జిలుగు వెలుగుల్ని కోల్పోయాయి. ఉద్యోగాలు కల్పించడంలో, ధరలను నియంత్రించడంలో, నల్లధనాన్ని వెనక్కి తీసుకురావడంలో, మహిళలకు సామాజిక సురక్షిత వాతావరణం కల్పించడంలో ఘోరంగా విఫలమైన నేపథ్యంలో.. మోదీ తాజా వాగ్దానం 'వికసిత్ భారత్-2047' డొల్లలాగా కనిపిస్తున్నది. ఈడీ, సీబీఐ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ రాజకీయ ప్రత్యర్థులను వెంటాడటం వాస్తవమేనన్న ఆరోపణలకు బలాన్ని చేకూర్చగా.. న్యాయవ్యవస్థ, ఎలక్షన్ కమిషన్, మీడియాలో నెలకొన్న దయనీయ పరిస్థితులు దేశంలో ప్రజాస్వామ్యం క్షీణిస్తున్నదనే ఆరోపణల్లో నిజం లేకపోలేదని ప్రజలు నమ్మేలా చేశాయి. సమర్థవంతమైన, విశ్వసనీయమైన టీమ్‌ను రూపొందించుకోకుండా, అందుకు బదులుగా షా, అజిత్ ధోవల్, జైశంకర్, నిర్మలా సీతారామన్‌లతో కూడిన తన చిన్న కోటరీపై మోదీ అతిగా ఆధారపడటం పరిపాలన కుంటుపడేలా చేసింది. రాష్ట్రాల్లోనూ బలమైన నేతలకు బదులుగా చిన్న చిన్న నాయకులకు నాయకత్వ పగ్గాలను అప్పగించారు. తద్వారా సంస్థలో అంతర్గతంగా అసమ్మతి బీజాలను నాటారు. కానీ, ఎంతో చాకచక్యంగా రూపొందించుకున్న ఒక అభూత కల్పనల ఇమేజీని మరో గొప్ప ఇమేజీని అడ్డువేయడం ద్వారా కాపాడుకుంటూ వస్తున్నారు. అయితే, 'ప్రపంచవ్యాప్తంగా మోదీని అభిమానిస్తున్నారు. విదేశాల్లోనూ ఆయన జయజయధ్వానాలు మోగుతున్నాయి' అని వారు చెప్పుకొచ్చారు. ఆ గొప్ప అభూత కల్పనల ఇమేజ్ ఇటీవల అకస్మాత్తుగా పేలిపోయింది. భారతీయులకు సంకెళ్లు వేసి, అవమానకరంగా సైనిక విమానాల్లో స్వదేశానికి పంపించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అభూత కల్పనల మోదీ ఇమేజ్‌ను తీవ్రంగా గాయపరిచారు.

# కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకి తరలించాలి

● కమర్షియల్ టాక్స్, స్టాప్స్ రిజిస్ట్రేషన్, మైన్స్ ఆదాయాల్లో పెరుగుదల ● హౌసింగ్ బోర్డు ఇళ్లవిక్రయాలు సామాన్యులకు అందుబాటులో ఉండాలి ● క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,జూలై 19 (వార్తాప్రభ) :** ఓ ఆర్ ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు ప్రక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ సభ్యులు సూచించారు. సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదల పై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7% ఆదాయం పెరుగుదల ఉన్నట్టు అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, ఏం.డి. వల్లూరు క్రాంతి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

● ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం
● ఎక్కువ ప్లాస్టిక్ వాడితే క్యాన్సర్ బారినపడే ప్రమాదం
● రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోపు తొలగిస్తాం
● నేర రాజకీయాలు చేసేవాళ్లు ప్రజలకు అవసరమా.?
● ఇంట్లో చెత్తను ఊడ్చినట్లుగానే నేరస్తులనూ ఊడ్చేయండి
● తిరుపతిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
● రేణిగుంటలో ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రం పరిశీలన
● తిరుపతిలో కపిలేశ్వరస్వామిని దర్శించుకుని ఆలయ పరిసరాలను సిబ్బందితో కలిసి శుభ్రం చేసిన సీఎం






**తిరుపతి,జూలై 19 (వార్తాప్రభ) :** పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఎక్కువగా ఉపయోగిస్తే ప్రజలు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో పర్యటించారు. ముందుగా రేణిగుంట సమీపంలోని తూకివాకంలోని ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఆతర్వాత తిరుపతి బయలుదేరి వెళ్లి కపిలేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పారిశుధ్య సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.




**స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగమవ్వండి..** యువత ఉత్సాహం చూస్తుంటే సంతోషంగా ఉంది. యువతే ఈ దేశానికి సంపద. ప్రపంచంలో ఎక్కడ చూసినా నూటికి 30 శాతం మంది మనవారే ఉన్నారు. పిల్లల్ని చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేను కూడా తిరుపతిలోనే చదువుకున్నాను. తర్వాత ఎమ్మెల్యే అయ్యాను. అంచెలంచెలుగా ఎదిగి 4వ సారి ముఖ్యమంత్రి అయ్యానంటే ఏడుకొండల స్వామి ఆశీస్సులే కారణం. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యవ్వాలి. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే ఆరోగ్యంగా ఉంటాము. చెట్లు విరివిగా నాటాలి.

**అవార్డులు పారిశుధ్య కార్మికుల కృషితోనే..** 'జాతీయస్థాయిలో మన రాష్ట్రానికి ఐదు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం సంతోషాన్ని ఇస్తోంది. స్వచ్ఛ్ సూపర్ లీగ్ 2024-25కు తిరుపతి, గుంటూరు, విజయవాడకు గుర్తింపు దక్కింది. ఇందులో విజయవాడ దేశంలోనే 4వ స్థానంలో నిలవడం ఆనందంగా ఉంది. అలాగే గార్బేజ్ ఫ్రీ సిటీల్లో విజయవాడ 7వ స్థానంలో నిలిచింది. సఫైమిత్ర సురక్షిత్‌షెహర్ కేటగిరీలో విశాఖపట్నంకు మొదటి ర్యాంక్ వచ్చింది. ప్రామిసింగ్ స్వచ్ఛ షెహర్‌గా రాజమండ్రికి గుర్తింపు దక్కింది. ఈ అవార్డులు రావడానికి కారణమైన పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ ఉద్యోగులు, అధికారులు, ప్రజలు అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. మీరే నిజమైన సమాజ సేవకులు. ప్లాస్టిక్‌ను నిర్మూలించాలనే థీమ్‌తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్లాస్టిక్ భూతానికి ఎవరూ బలికావద్దు..** 'పర్యావరణానికి ప్లాస్టిక్ అతిపెద్ద భూతంగా తయారైంది. ఈ భూతానికి ఎవరూ బలికాకూడదు. ఉదయం పళ్లు తోముకునే బ్రష్ నుంచి ఆహారం తినే ప్లేట్ వరకు అన్నింటా ప్లాస్టిక్ ఉంది. రోజు వాడి పడేసే బాటిళ్లు, కప్పులు, కవర్లు ప్రమాదకరమైనవి. ఇవి నీటిని, నేలను కలుషితం చేస్తున్నాయి. క్యాన్సర్ రావడానికి ప్లాస్టిక్ కారణం. భూమిలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువై వర్షం నీరు భూమిలోకి ఇంకదు. మొక్కలు మొలకెత్తవు. నీటి మూలాలు మూసుకుపోతాయి. భూగర్భ జలాలు పడిపోతాయి. ప్లాస్టిక్ వినియోగం పెరిగే కొద్దీ పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోజూ తినే ఆహారం, నీటిలో మనకు తెలియకుండానే మైక్రో ప్లాస్టిక్స్ కలిసిపోతోంది' అని సీఎం వివరించారు.

**విషవాయులతో శ్వాస సంబంధిత వ్యాధులు..** ప్లాస్టిక్ తయారీ సమయంలోనూ, వాటిని కాల్చినప్పుడు వెలువడే విష వాయువులు శ్వాస సంబంధిత వ్యాధులకు దారితీస్తున్నాయి. క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు నదులు, కాలువలు, చెరువులకు శాపంగా మారాయి. జలచరాల మనుగడకు ముప్పుగా మారుతోంది. 120 మైక్రాన్ కన్నా తక్కువున్న ప్లాస్టిక్ బాగ్స్, వాడి వదిలే కప్పులు, ప్లేట్ల వాడకాన్ని ప్రతి ఒక్కరూ మానేయాలి. ప్లాస్టిక్ బదులుగా గుడ్డ సంచులు, మెటల్ స్ట్రాలు, కంపోస్టబుల్ ప్లేట్లు వాడకాన్ని ప్రోత్సహించాలి' అని సీఎం పిలుపునిచ్చారు.

**ఆగస్టు15 నాటికి ప్లాస్టిక్ రహితంగా రాష్ట్ర సచివాలయం..** 'ఆగస్టు 15 నాటికి రాష్ట్ర సచివాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అక్టోబర్ 2 కల్లా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, డిసెంబర్ నాటికి రాష్ట్రమంతా దీన్ని అమలు చేస్తాం. సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌ను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిషేధించాం. స్వయం సహాయ సంఘాల ద్వారా గుడ్డ సంచులు పంపిణీ చేస్తున్నాం. ఈ ప్రపంచంలో ఏదీ వేస్ట్ కాదు. ప్రతి దాని నుంచి సంపద సృష్టించవచ్చు. స్వచ్ఛతలో తిరుపతికి అవార్డు వచ్చింది. తిరుపతి పవిత్రమైన పుణ్యక్షేత్రం. దేశవిదేశాల నుంచి ఇక్కడి వస్తారు. ఈ ప్రాంతం పరిశుభ్రంగా లేకుంటే మనపై మంచి అభిప్రాయం ఉండదు' అని సీఎం తెలిపారు.

**స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర..** 'స్వర్ణాంధ్ర సాధించాలంటే ముందు స్వచ్ఛాంధ్ర సాధించాలి. దీనికోసం సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సర్క్యులర్ ఎకానమీకి నమూనాగా తూకివాకంలో 300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు పెట్టాం. వినియోగించిన నీటిని లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కింద పరిశుభ్రం చేసి పొలాలకు పంపుతాం. లక్షలు, కోట్లు పెట్టి కొనుగోలు చేసిన కార్లలో వచ్చి చెత్తను రోడ్లపై వేస్తారు. మనం పీల్చే గాలి బయటనుంచే కదా వచ్చేది? దాన్ని కలుషితం చేస్తే పీల్చి అనారోగ్య పాలవుతాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

**అక్టోబర్ 2 నాటికి పేరుకు పోయిన చెత్త తొలగింపు..** '123 మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ వేరు వేసే కేంద్రాలు ఏర్పాటు చేశాం. ప్రతీ రోజూ 8,899 టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. ఇందులో తడి వ్యర్థాలు 5,496 టన్నులు, పొడి వ్యర్థాలు 3,403 టన్నులుగా ఉంది. వీటి తరలింపు, రీయూజ్ సమర్థంగా జరుగుతోంది. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేయడంపై పెట్టిన శ్రద్ధ తొలగింపుపై పెట్టలేదు. 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త వేసి పోయింది. అక్టోబర్ 2 నాటికి 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తీయిస్తాం. ఈ ఏడాది డిసెంబర్‌కు 100 శాతం చెత్త క్లియర్ చేస్తాం.

**గ్రీన్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి..** 'చిన్నప్పుడు కరెంటు లేక లాంతర్ వెలుతురులోనే చదువుకున్నాను. నేడు ఇంటిపైనే సోలార్ కరెంటు ఉత్పత్తి జరుగుతోంది. 20 లక్షల ఇళ్లపై సోలార్ కరెంటు అనుమతించాం.


మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O. S. No. 241/2024

Between:

బొమ్మవరపు నాగమల్లేశ్వరి... -------వాది

మరియు

దూడల నాగేశ్వరమ్మవగైరా.. -------ప్రతివాదులు

TO.,

**1వప్రతివాది :**

దూడలనాగేశ్వరమ్మ W/o (లేటు)ఈశ్వరరావు, డోర్ నెంబర్. 30/574-1,ముస్తాఖాన్ పేట, మచిలీపట్నం.

పై నెంబరు దావా లో 1వ ప్రతి వాది అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది. 31-07-2025 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30ని. లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

**(శ్రీకోర్టు వారి ఉత్తర్వులప్రకారం)**

**వాయిదా తేది :31.07.2025**

**ఇట్లు**

**O. S. A. శివకుమార్**

**వాది తరపున న్యాయవాది, మచిలీపట్నం**







# ఏపీలో 2 రోజులు పిడుగులతో కూడిన వర్షాలు

**-విపత్తు నిర్వహణ సంస్థ**




**విజయవాడ,జూలై 19 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రెండు రోజులు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెట్లు, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు. జులై 20న అల్లూరి సీతారామ రాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, శ్రీసత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు.

# విపత్తుల వేళ ప్రాణాలు నిలిపే భీష్మ్..

● సంక్షోభ సమయాన సకాలంలో వైద్య సేవల్లో ఇదో గేమ్ ఛేంజర్

● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, జూలై 19 (వార్తాప్రభ) :** విపత్తుల సమయంలో తక్షణం వైద్య సేవలు అందించి మనుషుల ప్రాణాలను కాపాడే విషయంలో భారత్ హెల్త్ ఇనీషియేటివ్ ఫర్ సహయోగ్, హిత అండ్ మైత్రి (భీష్మ్) గేమ్ ఛేంజర్ అని, సంక్షోభ సమయంలో ఆపదలో ఉన్నవారికి ఈ పోర్టబుల్ హాస్పిటల్ ప్రాణాలు నిలపడంలో కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. భూకంపాలు, వరదలు, తుపాన్లు వంటి విపత్తుల సమయంలో యుద్ధప్రాతిపదికన అత్యవసర వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం భీష్మ్ ప్రాజెక్టును అభివృద్ధి చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా మంగళగిరి ఎయిమ్స్‌కు మూడు భీష్మ్ క్యూబ్స్ రాగా.. వీటికి సంబంధించి శనివారం జరిగిన ప్రదర్శన, వర్క్‌షాప్‌నకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తుల సమయంలో ఉపయోగించుకునేందుకు వీలుగా దేశ వ్యాప్తంగా గుర్తించిన వైద్య సంస్థల్లోనూ, ఎయిమ్స్‌లోనూ భీష్మ్ క్యూబ్‌లను అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు. విపత్తుల సమయంలో అవసరమున్న చోటుకు చాలా తేలిగ్గా ఈ క్యూబ్‌ను తరలించి, వైద్య సేవలు అందించవచ్చని.. గోల్డెన్ హవర్‌లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు భీష్మ్ క్యూబ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ క్యూబ్‌లో ఆధునిక టెంట్లు, మినీ ఆపరేషన్ థియేటర్, మందులు, సర్జికల్ టూల్స్, అడ్వాన్స్‌డ్ మెడికల్ ఎక్విప్‌మెంట్ వంటివి ఉంటాయన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, రియల్ టైమ్ మానిటరింగ్ మిళితంగా ఈ భీష్మ్ వ్యవస్థ పనిచేస్తుందని వివరించారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌లకు ఈ వినూత్న భీష్మ్ వ్యవస్థ ప్రతీక అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన చిగురు సాయి ప్రసాద్ యాదవ్



**మల్కాజ్ గిరి, జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సమక్షంలో మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ కు చెందిన చిగురు సాయిప్రసాద్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీలో చేరా కేటీఆర్ నాయకత్వం పట్ల ఆకర్షితులై గతంలో తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిన విధానాలు నచ్చి పార్టీలో చేరినట్లు ప్రసాద్ యాదవ్ వెల్లడించారు. గౌతమ్ నగర్ డివిజన్ తో పాటు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి స్థానిక నాయకత్వానికి సపోర్టుగా ,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్లాలని కేటీఆర్ సూచించినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,సురేష్, సాయి కృష్ణ, జై కృష్ణ,నిఖిల్, కార్తీక్, భాను,జాన్,సంజు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,జులై 19 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కనకదుర్గ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన లో ఝేమ్ ఝేమ్ తనన,బ్రహ్మాంజలి,నమశ్శివాయతే,భజరే నందగోపాలం, పరమపురుషుడుబాలగోపాలా తరంగం,ఇందరికి భయము,మొదలైన అంశాలను షార్వి, ఉద్విత,తేజస్విని,కృతిక, పర్ణిక,అపేక్ష,అభిజ్ఞ, పరిణీత, వేదశ్రీ,నిత్య,శ్రీనిధి, రిషిక, దీపశిక,లాస్య,ఝాన్సీ,స్రవంతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## బిజెపి నూతన అధ్యక్షుడు రామచంద్రరావు కు బిజెపి శ్రేణుల అభినందన



**శేరిలింగంపల్లి,జులై 19 (వార్తాప్రభ):**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగామాజీ ఎమ్మెల్సీ,నారపరాజు రామచందర్ రావు ని తార్నాకలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు అభినందించారు. ఎన్.రామచందర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ మరింతగా బలోపేతమై,రానున్న ప్రతీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధించి,బీజేపీ అధికారంలోకి వచ్చేవిధంగా కృషి చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,మాజీ కౌన్సిలర్ రమణయ్య,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో,బీజేపీ నాయకులు బాలరాజు,రాజు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్ జూలై 19 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం విలేజ్ నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో బోనాల ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, విద్యార్థులు పోతురాజు వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే పల్లకీ ఊరేగింపు, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణ సంప్రదాయ అలంకరణలతో కళకళలాడింది. పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ... సాంప్రదాయాలు, సంస్కృతి, మానవ విలువలు విద్యార్థుల్లో పెంపొందించడమే మా లక్ష్యం. పిల్లలు పాఠశాలలో విద్యా బోధనతో పాటు మన సంస్కృతిని అభివృద్ధి చేసుకోవాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# అక్రమ నీటి ప్లాంట్లను ప్రోత్సహించకండి.

### అధికారులకు వినతి



**శేరిలింగంపల్లి,జులై 19 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గల మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ గ్రామంలో గత కొన్ని నెలలుగా కొందరు అక్రమంగా బోర్లు వేసి వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి నీటి వ్యాపారం చేయడం వాళ్ళ గ్రామంలోని ఇండ్లలో ఉన్న బోర్లు ఎండిపోయాయని గ్రామస్తులు తెలిపారు.ఈ విషయం పై పలుమార్లు అధికారులకు పిర్యాదు చేసినప్పటికి కొన్ని రోజులు ఆపినట్లే అపి మళ్ళీ మొదలు పెడుతున్నారనీ రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేశారు.ధీంతో శనివారం ఆర్ ఐ శ్రీనివాస్,కావాలి కారు అంజనేయులు లు మక్త గ్రామం లోని వాటర్ ప్లాంట్ లను సీజ్ చేశారు.ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతు గ్రామంలో కొందరి వళ్ళ అందరూ ఇబ్బందులు పడుతున్నారని,ఈ విషయాలు అధికారులకు పిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకపోవడం తో ఉన్నతాదికారులకు పిర్యాదు చేస్తామని చెప్పడం తో రెవిన్యూ అధికారులు వచ్చి అక్రమ నీటి ప్లాంట్ లను సీజ్ చేశారు.మరోసారి ఇలాంటి వాటిని ప్రోత్సహించకూడదని డిమాండ్ చేశారు. గ్రామస్తుల వినతినీ పరిశీలించి నీటి కొరత లేకుండా చూడాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో దర్గా ప్రభాకర్ ముదిరాజ్,కొంచె ప్రభాకర్,గుండె గణేష్ ముదిరాజ్,గుండె దయానంద్,సారా రమేష్,గంగారం నర్సింగ్ రావు,దర్గా శేఖర్,రాజెరావు శ్రీను,రాము, గ్రామస్తులు,గుండె రాజు,కాసాని రాములు,శివరాజ్ జాజెరావు సంతోష్,నరేష్,గుండె శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలోని సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,జులై 19 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి బస్తీలలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కొత్తగా డ్రైనేజీ లైన్ల ఏర్పాటుతోపాటు కొత్తగా సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు.విద్యుత్ దీపాలు,3 ఫేస్ కరెంట్ సమస్యలను వివరించారు.వెంటనే స్పందించిన కార్పొరేటర్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,పాశం రాజు యాదావ్,రాజు ,యాదయ్య,కృష్ణ,అజీమ్,సురేష్, ముబీన్,వినోద్ ,వినయ్,అజామ్ ,అజ్జు,సాయి,రాజు,చైతన్య,చిన్నబాబు,టీం అబోడ్ అపార్ట్మెంట్ కమిటీ మెంబర్స్, ఎస్ జి టవర్స్ కమిటీ మెంబర్స్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే సమాజ శ్రేయస్సుకు దోహదపడతాయి

### దంతాలపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం వేణుమాధవ్ రెడ్డి



**దంతాలపల్లి జూలై 19 (వార్తా ప్రభ)**సామాజిక సేవా కార్యక్రమాలే సమాజ శ్రేయస్సుకు దోహదపడతాయని దంతాలపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం వేణుమాధవ్ రెడ్డి అన్నారు. శనివార టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చింతల సురేష్ మానస ఆర్థిక సహకారంతో వాల్య తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, నోట్ బుక్స్, పంపిణీ అతిథి భోజనం అందజేయడం జరిగింది. దంతాలపల్లి మండలం వాల్య తండా ప్రాథమిక పాఠశాలలో టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ పి లక్ష్మీ నరసింహారావు జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు సుమారు 6000 విలువగల టై , బెల్టు, నోటుబుక్స్, స్టేషనరీ వస్తువులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో టై, బెల్ట్, నోటుబుక్స్, స్టేషనరీ వస్తువులు అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. చిన్నారులు విద్యలో రాణించి, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలను కల్పిస్తుందని ఆయన తెలిపారు., గ్రామీణ ప్రాంతంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గుచూపి తమ పిల్లలను సర్కారు పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. టీచర్స్ క్లబ్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారికి అవసరమైన సామాగ్రిని అందిస్తున్నామని, విద్యార్థులకు సామాగ్రి అందించిన చింతల సురేష్ మానస ని అభినందించడం అభినందిస్తున్నామన్నారు. పూర్వ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశలో ఉన్న విద్యార్థులంతా ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చక్కటి విద్యను అభ్యసించడం వల్ల వారి భవిష్యత్ బాగుంటుందని, మంచి ఆదర్శవంతమైన పౌరులుగా పాఠశాల వారిని తీర్చిదిద్దుతుందని అన్నారు. వాల్య తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రియాంక మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మా పాఠశాల విద్యార్థులకు టై బెల్టు నోటుబుక్స్ అతిథి భోజనం అందించడం అభినందనీయమని టీచర్స్ క్లబ్ కి ధన్యవాదాలు తెలిపారు. వాల్య తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చింతల మానస మాట్లాడుతూ తన పుట్టినరోజు విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారి తోట రమేష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ రాయపెల్లి యాకయ్య, బిరుశెట్టి గూడెం ప్రధానోపాధ్యాయులు డి నగేష్, ఉపాధ్యాయులు బి.విజయ్, అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ లక్ష్మీదేవిపల్లి మండల కమిటీ ఎన్నిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లక్ష్మీదేవిపల్లి : లక్ష్మీదేవిపల్లి సిపిఐ 4వ మండల మహాసభ మండలంలోని హమాలి కాలనీ నందు శుక్రవారం జరిగింది. ఈ మహాసభలో ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులుగా లగడపాటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి ప్రసాదరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా జర్పులహరి, బానోత్ పరశురాం, సహాయ కార్యదర్శిలుగా లావుడియా రాము, తేలూరి నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పజెప్పినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. ప్రస్తుత సమాజంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పై ఉద్యమాలు చేసి పరిష్కారం దిశగా పనిచేస్తామని తెలిపారు.

## 19, 20 తేదీల్లో స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు



**హైదరాబాద్ జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి):** హైదరాబాద్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20 తేదీల్లో గచ్చిబౌలి లోని జీ ఏం సి బాల యోగి స్టేడియం లో 10వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్, జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాలురు, బాలిక స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరగనున్నాయి. పోటీలకు హైదరాబాద్ లోని 7 సీస్ ఎంటర్టైన్మెంట్ సంస్థ స్పాన్సర్ గా వ్యవహరిస్తోంది. ఇందుకు సంబంధించి శనివారం ఏర్పాటు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సెక్రటరీ ఉమేష్, గిరిధర్, అహమ్మద్, గౌరవ అతిథిగా నటుడు, రచ్చ రవి, రఘు కారుమంచి, దినేష్ చౌదరి, శ్రీని, ఛాయా దేవి, జేమ్స్ బాబు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అధికారిక స్పాన్సర్ 7సీస్ ఎండీ ఎల్. ఎం శంకర్. కొండా రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ షాపు ఎత్తివేయాలని ధర్నా



**మల్కాజిగిరి: జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అసోసియేషన్ నిబంధనలకు వ్యతిరేకంగా వెలుస్తున్న చికెన్ షాపు నుతొలగించాలని డిమాండ్ చేస్తూ చికన్ షాప్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం షాప్ ఎదుట ధర్నా నిర్వహించారు . అసోసియేషన్ నిబంధనల ప్రకారం షాపుకి షాపుకి 400 మీటర్స్ దూరం ఉండాలని నిర్ణహించినా ఓల్డ్ సఫిల్గూడ డీమార్ట్ రోడ్లో కొత్త షాపు ఏర్పాటు చేస్తున్నారని, షాపును మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. ఆసోసియేషన్ కు విరుద్ధంగా 150 మీటర్ల దూరంలోనే దౌర్జన్యంగా షాపు ఏర్పాటు చేస్తున్నారనీ ఇదేమని అడిగేందుకు వెళ్లిన అసోసియేషన్ పై కేసు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలో స్నేహా, వాన్ కాబ్ వంటి సంస్థలే అసోసియేషన్కు విరుద్ధంగా షాపులు గత సంవత్సరం 2024 స్నేహ గ్రూప్, వెన్కాబ్ గ్రూప్ లాంటి పెద్ద పెద్ద సంస్థలు అసోసియేషన్ నిర్ణయాన్ని కట్టుబడి వెళ్లిపోయాయన్నారు. ఇప్పుడు ఇక్కడ ఏర్పాటు చేసే చికెన్ షాపును తొలగించాలి అసోసియేషన్ నిబంధనల ప్రకారం దూరాన్ని పాటిస్తూ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ధర్నాలో మల్కాజిగిరి చిక్ షాపు ఓనర్స్ ఆసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ప్రతినిధులు నరేందర్ రెడ్డి, రాజేష్, వెంకటేష్, సత్యనారాయణ రెడ్డి, ఖాసీమ్, రాజమౌళి, గోపాల్ నాయక్బీ ఖన్నా, గౌలికర్ అశోక్, మహేందర్, దినేష్, సాయి, భరత్ తదిరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు: ట్రాఫిక్ ఎస్ఐ నరేష్






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం: వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ అన్నారు.లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారితోపాటు వారి తల్లిదండ్రులు, సదరు వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. శనివారము ఓల్డ్ డిపో, ఆర్టీసీ బస్టాండ్, మార్కెట్ ఏరియా జాతీయ రహదారిపై వాహనాల తనిఖీపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, డిఎస్పి రెహమాన్ సూచనలతో ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలి అన్నారు. ట్రాఫిక్ నిబంధనను పాటించాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రవర్తించాలని, మైనర్లు, డ్రైవింగ్ లైసెన్సు లేనివారికి వాహనాలు ఇవ్వరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కావలసిన వాళ్లు ట్రాఫిక్ సిబ్బందికి సంప్రదించాలని కోరారు.

## త్రివేణి పాఠశాలలో బోనాల జాతర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లక్ష్మీదేవిపల్లి : స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో బోనాల యాత్రను డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పోతురాజుల వేషాధారణ శివసత్తుల పూనకాలతో పాటు బోనాలు నెత్తిన మోస్తూ సాంప్రదాయ దుస్తులలో చిన్నారులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొనియాడుతూ పూజాకార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చౌదరి, గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ సూర్యనారాయణ మూర్తి.వి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అంగనవాడి విద్యార్థులకు పలకల వితరణ....



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భద్రాచలం,పట్టణంలోని ఏఎంసీ కాలనీ అంగనవాడి కేంద్రంలోని చిన్నారులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలకలు అందించారు. ఈ సందర్భంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల కోసం అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అంగనవాడి కేంద్రాలలో చిన్నారులకు పలకల తో పాటు మిఠాయిలు ఆట వస్తువులు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలను సైతం సందర్శించి విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల కోసం అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయంతో పాటు వృద్ధాప్యంలో ఉన్న మహిళలకు నిత్యవసర వస్తువులను అందించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఎడిటోరియల్

## వారి రుణం బాబు తీర్చేసుకుంటారా ?

టీడీపీ అధినేత చంద్రబాబుని నమ్ముకుంటే పదవులు అవే వస్తాయని టీడీపీలో చెబుతూ ఉంటారు. చంద్రబాబు వద్ద ఆలస్యం అయితే అవవచ్చు కానీ అన్యాయం మాత్రం జరగదు అని అంటారు. అలా చెప్పేందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. బాబు అన్నీ ఆలోచించి అన్ని విధాలుగా బేరీజు వేసుకుని మరీ పదవులు అప్పగిస్తూంటారు.ఆ విధంగా లేట్ అవడం వల్ల బాబు పదవులు ఇవ్వరు అన్న పేరు అయితే వచ్చింది కానీ బాబు ఇచ్చినన్ని పదవులు ఆయన ఎక్కించినన్ని అందలాలూ మరే అధినేత చేయలేదు అన్నది తెలుగు నాట రాజకీయ చరిత్ర నిరూపిస్తుంది. ఇక బాబు హస్తవాసి మంచిది అని చెబుతారు. ఆయన చేరదీసిన వారు ఆయన వెంట నడచిన వారు అతి పెద్ద పదవులు తరువాత కాలంలో అందుకున్నారు అన్నది కూడా చరిత్రలో పదిలంగా ఉంది.అంత దాకా ఎందుకు. ఒకే ఒక్క మాట బాబుని దగ్గరుండి చూసిన వారు చెబుతారు. బాబుని నమ్ముకుని ఎవరూ నష్టపోలేదని, బాగుపడ్డారని కూడా అంటారు. ఇవన్నీ పక్కన పెడితే చంద్రబాబు తనతో పాటు పనిచేసిన వారు తనతో అన్ని విధాలుగా సహకరించిన వారు ఇలా సీనియర్లు అందరికీ ఎంతో న్యాయం చేశారు. ఇంకా చేయాలని చూస్తున్నారు.తాజాగా చూస్తే ఒకే ఒక ఉదంతం కళ్ళ ముందు ఉంది. విజయనగరం జిల్లాకు చెందిన సీనియర్ నేత బాబు సమకాలీనుడు అయిన పూసపాటి అశోక్ గజపతిరాజుకు గవర్నర్ గా పదవిని ఇప్పించడం ద్వారా బాబు ఆయన రుణం తీర్చుకున్నారు అని అంటారు. మొదటి నుంచి బాబు వెంట ఉండి 1995 సంక్షోభంలో బాబుకు అండగా నిలిచి ఆయన సీఎం కావడానికి ఎంతో సహకరించిన అశోక్ ని రాజ్ భవన్ కి పంపించడం ద్వారా బాబు ఆయనకు న్యాయం చేసారు అని అంటున్నారు.అదే విధంగా చూస్తే 1978 లో తొలిసారి నెగ్గి తనతో పాటే ఉన్న కర్నూలు జిల్లాకు చెందిన సీనియర్ మోస్ట్ నేత కేఈ క్రిష్ణమూర్తికి కూడా గవర్నర్ పదవిని ఇప్పించాలని బాబు చూస్తున్నారు. ఈ విషయంలో బాబు ప్రయత్నం ఫలించిందని తొందరలోనే ఆ శుభవార్త వినిపించడం ద్వారా తన సహచరుడిని రాజ్ భవన్ ద్వారా తీసుకుని వెళ్ళాలని బాబు భావిస్తున్నారు.మరో సీనియర్ నేత బాబుకు అండగా అన్ని వేళలలో నిలిచిన యనమల రామక్రిష్ణుడికి కూడా న్యాయం చేస్తారు అని అంటున్నారు. యనమల రాజ్యసభ సభ్యుడు కావాలని అనుకున్నారు. అది 2013 నాటి కోరిక. అయితే ఆయనను వరసగా రెండు సార్లు ఎమ్మెల్సీగా చంద్రబాబు చేశారు. ఇక 2026లో ఆయనను రాజ్యసభ సభ్యుడిని చేయడం ద్వారా ఆయన రుణం కూడా తీర్చేసుకోవాలని బాబు చూస్తున్నారు అని అంటున్నారు.

## టి బి నియంత్రణ కోసం నిరంతర పోరాటమే





**విజయవాడ పశ్చిమ జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రిలో టి బి విభాగం సిబ్బంది టి బి నియంత్రణ కోసం నిరంతరం పోరాటమే చేస్తున్నారు. శనివారం ప్రధానమంత్రి టిబి ముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా 51 వ డివిజన్ ఆంజనేయ వాగు కొండ ప్రాంతంలో స్థానిక అంగన్వాడీ కేంద్రం లో ప్రజలకు కొత్త పేట కొండ ప్రాంతంలో టిబి మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 51 వ డివిజన్ కార్పొరేటర్ మరుపిల్ల రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టరు సల్మా ఖాతన్ మాట్లాడుతూ టిబి వ్యాధి యొక్క లక్షణాలు,చికిత్స గురించి ప్రజలకు పూర్తి వివరాలతో నియంత్రణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిబి సిబ్బంది,ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎమ్ లు , అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సై టి బి టెస్టు లు 20 మందికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి బి నియంత్రణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపురం లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్

**జి.కొండూరు జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మండలంలోని వెంకటాపురం గ్రామం లో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో తల్లులు చిన్నారులతో పరిశుభ్రత ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేశారు.ప్లాస్టిక్ ని తరిమేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినాదాలు చేశారు.అనంతరం అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్-2 లో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు సిడిపిఓ కె.పుష్పలత, అంగన్వాడీ సూపర్వైజర్ ఐ.అన్నమ్మ,టీడీపీ గ్రామ పార్టీ నాయకులు కేసరి వెంకటేశ్వర రెడ్డి,గ్రామ పంచాయితీ కార్యదర్శి, అంగన్వాడీ కార్యకర్తలు నిర్మలాదేవి,మల్లేశ్వరి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ స్వచ్ఛత లీగ్ లో విజయవాడ రావడం గర్వకారణం- మేయర్ రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ పశ్చిమ జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారాన్ని భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా విజయవాడ నగర పాలక సంస్థ అందుకోవడం గర్వకారణం అని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో పురస్కారం అందుకున్న శుభ సందర్భంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10 లక్షల జనాభా ఎక్కువగా ఉన్న జాబితాలో విజయవాడ నగరపాలక సంస్థ, ఇండోర్, సూరత్, నవీ ముంబై తర్వాత చేరుకోవటం ఇదే మొదటి సారి అని, విజయవాడకు మరో పురస్కారం గార్బేజ్ ఫ్రీ సిటీ కేటగిరీలో సెవెన్ స్టార్ రేటింగ్ వచ్చిందని, 2021 తర్వాత మళ్లీ 2024లో భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోవటం ఇది రెండవసారి అని, ఇప్పటివరకు విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ ఉత్తమ స్థానాలలోనే నిలుస్తున్నందున సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారం దక్కిందని. దీనికి ముఖ్యకారమైన ప్రజలు, పారిశుధ్య కార్మికులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. సూపర్ స్వచ్ఛత లీగ్ లో స్థానం దక్కించుకోవాలి అంటే గత మూడు సంవత్సరాలలో కనీసం ఒక్కసారైనా ప్రథమ మూడు స్థానాలలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు గెలిచి ఉండాలని, 2024 సంవత్సరం వరకు మొదటి 20 స్థానాలలో నగరం ఉండాలని, విజయవాడ నగరపాలక సంస్థకు సూపర్ స్వచ్ఛత లీగ్ లో అత్యుత్తమ స్థానాలలో ఉన్న ఇండోర్, సూరత్, నవీ ముంబై తో పాటు స్థానం దక్కించుకుందని అన్నారు. విజయవాడ నగరానికి వాటర్ ప్లస్ సర్టిఫికేషన్ ఉందని, స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగంగా గారబేజ్ ఫ్రీ సిటీ లో సెవెన్ స్టార్ రేటింగ్ వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా మాట్లాడుతూ విజయవాడ నగరానికి ఉత్తమ పురస్కారం రావటానికి ముఖ్య కారకులైన పారిశుధ్య కార్మికులు బాలయ్య ఎనలేని కృషి అని అన్నారు, తమతోటి కార్పొరేటర్లకు కూడా శుభాకాంక్షలు తెలుపుతూ వారి నిరంతర కృషి సూపర్ స్వచ్ఛతా లీగ్ పురస్కారానికి నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి మాట్లాడుతూ అందరికంటే పొద్దున్నే లేచి పారిశుధ్య నిర్వహణ లో నిమగ్నమైన ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి కార్పొరేటర్లకు విజయవాడ నగరంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వైసీపీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఈ పురస్కారానికి మనకు తగ్గింది అంటే అది కేవలం అందరి సమిష్టి కృషి అని, ఒకవైపు అధికారులు, కార్పొరేటర్లు, మరోవైపు సిబ్బంది వీరందరి సమష్ట కృషి వల్లే ఇది సాధ్యమైంది అన్నారు.

# ఏపీపీఎస్సీ లెక్చరర్ పోస్టుల రాత పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా పరిధిలో 4 కేంద్రాలలో పరీక్ష నిర్వహణ.
- జిల్లా రెవెన్యూ అధికారి



**మచిలీపట్నం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా పరిధిలో జరుగుతున్న ఏపీపీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల కంప్యూటర్ ఆధారిత పరీక్షలను సమన్వయంతో పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఏపీపీఎస్సీ, పోలీస్, మెడికల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో జిల్లా పరిధిలో జూలై 20వ తేదీ నుండి జూలై 23వ తేదీ వరకు జరగనున్న పలు లెక్చరర్ పోస్టుల కంప్యూటర్ ఆధారిత పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల కంప్యూటర్ ఆధారిత పరీక్షలను జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తోందని, మొత్తం 1,813 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వివరాలను తెలియజేస్తూ, పెనమలూరు మండలంలోని కానూరు గ్రామంలో అయాన్ డిజిటల్ జోన్, ప్రసాద్ వి పొట్లూరి సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గంగూరులోని ధనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అదేవిధంగా మచిలీపట్నంలోని డి ఎం ఎస్ ఎస్ వి హెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ సెషన్ల వారీగా పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులే కాకుండా ఇన్విజిలేటర్లు ఎవరూ కూడా పరీక్ష హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు వంటి ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని, వాటిని పరీక్ష కేంద్రం వెలుపలే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లో ఉంచే విధంగా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఎటువంటి జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు తెరవకుండా మూసి ఉంచాలని, అదేవిధంగా ఆయా కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి 144వ సెక్షన్ అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.పరీక్షలు పూర్తయ్యేంతవరకు ప్రతిరోజు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా కేంద్రాలకు విద్యుత్ సరఫరా జరిగే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తాగునీరు వసతి కల్పించాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్లు ఆరోగ్యరాణి, విజయలక్ష్మి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై కిషోర్, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు... వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు.



**మచిలీపట్నం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వం అక్రమ కేసులను బనాయించడానికి పాల్పడుతుందని, అక్రమ కేసులకు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు భయపడరని నగర వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మేకల సుబ్బన్న అన్నారు. శనివారం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇటీవల హోం మంత్రి మచిలీపట్నం పర్యటన నేపథ్యంలో జవ్వారు పేట సెంటర్లో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులు ఆందోళన చేపట్టారు. దీనిని సీరియస్ గా తీసుకున్న కృష్ణా జిల్లా పోలీసులు. వైయస్సార్సీపి మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ తో సహా 19 పై కేసులు నమోదు చేశారు. వీరిలో 7 గురు అరెస్టు చేసి రిమైండర్ కోసం న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు న్యాయమూర్తి రిమాండ్ రిజెక్ట్ చేస్తూ 41 నోటీసులు ఇవ్వవలసిందిగా పోలీసులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు భయపడరని అన్నారు. అక్రమ కేసులతో కూటమి ప్రభుత్వం భయపెట్టాలని చూస్తుందని, తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్ని నాని ఇంటి వద్ద ఆందోళన చేస్తే వారిపై కేసు నమోదు చేయలేదని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు గూడవల్లి నాగరాజు, థామస్ నోబెల్, హరినాథ్ బాబు, తిరుమల శెట్టి ప్రసాద్ ,జగన్నాథం,ఎండి ఆలీబాబా తదితరులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది

***పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి పది కాలాలు పాటు ఆరోగ్యంగా ఉండండి షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శారమ్మ పిలుపు***





**విజయవాడ పశ్చిమ జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని,మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొండని మనమంతా పది కాలాలు పాటుగా ఆరోగ్యంగా ఉండండని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ శారమ్మ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశుభ్రమైన స్వచ్ఛమైన ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని సాధించవలెనని సంకల్పంతో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమం నిర్వహించటం జరుగుతున్న విషయం తెల్సిందే..దానిలో భాగంగా శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయాలని ప్రజలు, వైద్య సిబ్బంది భాగస్వామ్యం కావాలని డాక్టర్ శారమ్మ అన్నారు. ఇటీవలే షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రికి సూపరిండెంట్ గా భాధ్యతలు చేపట్టిన డాక్టర్ శారమ్మ ప్రజలకు,సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ రమ్య పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ సీతాపతి సేవలు అభినందనీయం

***నగరం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సీతాపతి కి అభినందన సభ***





**చెరుకుపల్లి మండలం జూలై 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాదులో "భారత సేవా రత్న నేషనల్ అవార్డు", డాక్టరేట్ సాధించిన యల్లాప్రగడ సీతాపతి కి శనివారం రేపల్లె నియోజకవర్గ పరిధిలోని నగరం లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు అధ్యక్షత వహించారు.ఈ సభలోని వక్తలు మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయుడిగా అవిశ్రాంత కృషి చేస్తున్న అన్ని విషయాలలో విద్వత్తు కలిగిన మరియు పూర్తి సేవా భావం కలిగిన మరియు దాతృగుణం కలిగిన వ్యక్తిగా సీనియర్ జర్నలిస్టుగా సీతాపతి ఈ అవార్డుకు తగినవారు అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండారు శ్రీనివాసరావు ఇంకొల్లు వీరబాబు పివి చింతరావు, చింతల ప్రసాద్, ఎస్సై భార్గవ్, జుజ్జవరపు సురేష్,కొలగాని సునీత పడమట వెంకటేశ్వరరావు , జొన్న సాంబయ్య, మట్ట శ్రీనివాసరావు, సాయి,చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 53వ డివిజన్లో కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**విజయవాడ పశ్చిమ జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మౌలానా ఆజాద్ హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి,డివిజన్ ప్రజలకు పరిశుభ్రత పాటించాలని, ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని వాటి వల్ల వచ్చేఇబ్బందులను ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో 53, 51 డివిజన్ ల శానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం శ్రీనివాసరావు ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిల్ల రాజేష్, డి సి పి బోస్, మౌలానా ఆజాద్ హై స్కూల్ అద్యాపకులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు



**ఇబ్రహీంపట్నం, జూలై 19(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో శనివారం నాడు కావాక్వేయన్ అకాడమీ ఆధ్వర్యంలో ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సులో ముఖ్య వక్తగా కరిష్మా రామ్ పిల్లా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు వివిధ పరిశోధన సంస్థల వివరాలు, వివిధ దశలలో తీసుకోవాల్సిన కీలక నిర్ణయాలపై అవగాహన కల్పించారు. బీఫార్మసీ డిగ్రీ తర్వాత ఏ భాగంలో చేరితే భవిష్యత్తు బాగుంటుందో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ కృష్ణ, అధ్యాపకులు రవికుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ సన్నిధిలో టి.టి.డి. ఉప ప్రధాన అర్చకులు శ్రీ సాయి స్వామి.......



**పెనుగంచిప్రోలు, జులై 19( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సన్నిధిలో శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు శ్రీ సాయి స్వామి శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ అధికారులు,ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే సన్నాయి మేళం తో ఘనంగా స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి స్వామివారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు..

# పర్యాటక కేంద్రంగా కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి

## ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని)

### కొండపల్లి మున్సిపాలిటీ పాలకవర్గానికి అభినందనలు తెలిపిన ఎంపి

**ఇబ్రహీంపట్నం, జూలై 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని). శనివారం నాడు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం కొండపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో నూతన పాలకమండలి సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూవిజయవాడ నగరానికి ఎంత ప్రాముఖ్యత ఉందో కొండపల్లి ప్రాంతానికి అంతే ప్రాముఖ్యత ఉందన్నారు.కొండపల్లి ప్రాంతంలో ఎన్నో హెరిటేజ్ ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.తాగునీటి సమస్యతో పాటు, డ్రైనేజీ



సమస్యను పరిష్కరించి కొండపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు చైర్మన్ చిట్టిబాబు తో పాటు కౌన్సిలర్లు కృషి చేయాలని సూచించారు.కొండపల్లి ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి ముఖ్యమంత్రి సీఎం



చంద్రబాబును 10 రోజుల్లో కలుస్తామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల షాపుల్లో అధికారుల ఆకస్మిక తనిఖీ



**ఇబ్రహీంపట్నం, జూలై 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని ఎరువుల షాపులను తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారి యడవల్లి రజిని శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా స్టాక్ రిజిస్టర్, ఈపోస్, గోడౌన్ లో స్టాకును పరిశీలించారు. ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయాలని, ప్రతి ఎరువుల బ్యాగ్ ఈపోస్ లో నమోదు చేయాలని, గోడౌన్ లో స్టాక్ కు, రిజిస్టర్ కు వ్యత్యాసం ఉండకూడదని డీలర్లకు తెలిపారు. ఎమ్మార్పీకే ఎరువులు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీఎం ప్రణామం పథకం కింద 20 శాతం ఎరువులు వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు. ఈ తనిఖీల్లో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆపన్న హస్తం

### చిన్నారి వైద్యానికి రూ 20 వేలు ఆర్థిక సాయం

**విజయవాడ పశ్చిమ జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్వాస కోశ సమస్యతో బాధపడుతున్న మూడు సంవత్సరాల చిన్నారి శ్రీరాం అభిరా జాయ్ కు ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆపన్న హస్తం అందించారు .35 వ డివిజన్ బాప్టిస్ట్ నగర్ కు చెందిన శ్రీరాం విందేష్ , అనిత దంపతుల కుమార్తె అభిరా జాయ్ పుట్టుకతో శ్వాసకోశ సమస్యతో బాధపడుతుంది..తనకి హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శ్వాస కోశ సంబంధిత ( ట్రాకియోస్టమీ) చికిత్స చేయిస్తున్నారు. డ్రైవర్ గా పనిచేస్తున్న చిన్నారి తండ్రి విందేష్ తన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని తన కూతురు మెరుగైన వైద్యానికి సాయం అందించాలని తన పరిస్థితిని ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే సుజనా వైద్య ఖర్చుల నిమిత్తం రూ 20 వేలను అందించాలని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను ఆదేశించారు. సుజనా ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో సుజనా



ఫౌండేషన్ ద్వారా రూ 20 వేలను అందించారు. త్వరితగతిన స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం సాయం అందించిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు..

## విజయవాడ లో ఒక మహిళా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉద్యోగికి పోకిరి ఫోనులు

- అతితెలివి ఉపయోగించి పక్క వారి ఫోనులు నుండి అసభ్య మెసేజ్ లు
- పోలీసులని ఆశయించిన బాధితురాలు
- విచారణ చేపట్టిన వెస్ట్ డివిజన్ పోలీసులు

**విజయవాడ పశ్చిమ జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో ఓ మహిళా రెవెన్యూ ఆఫీసర్ ఓ పోకిరి బారిన పడి మనోవేదనకు గురౌతున్నారు.పలు ఫోన్ ల ద్వారా అసభ్య పదజాలం తో మెసేజ్ లు ఫోన్ లు మరియు ఉన్నతాధికారులకు ఆకాశరామన్న ఉత్తరాలు రాయటం ఒకసారి ఒక ఫోన్ నుండి, మరోసారి మరొకరి ఫోన్ నుండి అసభ్యంగా మెస్సేజ్ లు పంపుతూ ఆమెకి మనశ్శాంతి లేకుండా చేస్తున్న ఆ ఆగంతకుడి బారి నుండి తమకు రక్షణ కావాలని శనివారం బాధితురాలు వెస్ట్ డివిజన్ లోని ఓ పోలీసు స్టేషన్ సి ఐ కి మౌలికంగా తన గోడుని చెప్పుకొచ్చింది. ఈ నేపథ్యం లో సదరు కాల్స్ మరియు మెసేజ్ లను చేసిన ఫోన్ గల కాలేజ్ విద్యార్థిని పోలీసు వారు గుర్తించి విచారణ చేస్తున్నారు.ఈ వ్యవహారం లో నగరం లోని ఒక ప్రముఖ కళాశాల ఒప్పంద బోధనా సిబ్బంది హస్తం ఉందని తదుపరి ఉమ్మడి కృష్ణా జిల్లా జూనియర్ కళాశాలల ఉన్నతాధికారి ఆర్ ఓ కు ఫిర్యాదు చేయటానికి బాధితులు సిద్ధంగా ఉన్నారని విశ్వసనీయంగా తెలిసింది.

## వాసవి మాతకు శాఖంబరి అలంకరణ మరియు ఆషాడ సారే సమర్పణ



**ఆగిరిపల్లి, జూలై 19(వార్తా ప్రభ)** కనకదుర్గ అమ్మవారి అంశంలో ఒకరైన వాసవి మాతకు ఆగిరిపల్లి వాసవి మహిళా మండలి మరియు ఆర్య వైశ్య మహిళలు ఆషాడ సారె సమర్పించారు .ఉదయం 10 గంటలకు ఆర్యవైశ్య మహిళా మణులు అందరూ సారె తో ఊరేగింపుగా స్థానిక పేర్ల సోమేశ్వరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపమునకు వెళ్లి అమ్మవారికి విశేష పూజానంతరం శారె సమర్పించారు. అమ్మవారిని శాకాంబరి మాత గా ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసి అష్టోత్తరం , లాలితాసహస్రనామం చదివి కుంకుమ పూజ చేశారు . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు చలువాది వెంకటరత్నం ,ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి నాళ్ళ చినసత్యం మహిళా మండలి అధ్యక్షురాలు చలవాది శైలజ, మండల తెలుగుదేశం నాయకులు మదుపల్లి గోపాల్ కృష్ణ కుమార్, యండూరు శివరాం మరియు మహిళామణులు పాల్గొన్నారు.వాసవీ మాతకు ఆశాడసారి సందర్భంగా ఇప్పటివరకు ముఖం చాటేసిన మేఘాలు వర్షం గా కురిసి రైతులను ఆశీర్వదించాయి.

## కొండపల్లిని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం, జూలై 19(వార్తా ప్రభ ప్రతినిధి):**ఎంతో చారిత్రక ప్రాధాన్యం కలిగిన కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తూ, అన్ని విధాలుగా కొండపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు కృష్ణప్రసాద్ తో కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ కొండపల్లి పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు అమృత్ 2.0 పథకంలో రూ.57.12 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో ఇంటింటికీ కుళాయి ఇవ్వాలనే



నాలుగున్నర దశాబ్దాల కల ఈ పథకం ద్వారా త్వరలో సాకారం కాబోతుందన్నారు. కొండపల్లిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీసీ రోడ్లను నిర్మాణంతో మౌలిక వసతులు మెరుగు పర్చుతున్నట్లు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం కూడా మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. అనంతరం కొండపల్లి మున్సిపాలిటీలో కౌన్సిల్ సమావేశానికి విచ్చేసిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ లను వారికి శాలువాలు కప్పి, మెమొంటోతో ఘనంగా సత్కరించారు చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, కరిమికొండ శ్రీలక్ష్మి, కొండపల్లి మున్సిపాలిటీ ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్మార్ట్ మీటర్ల పెట్టొద్దు

### కూటమి ప్రభుత్వం విదానాలపై సిపిఎం ఆందోళన

**పెనుగంచిప్రోలు, జులై 19( వార్త ప్రభ)** రాష్టంలో నూతనకూటమి ప్రభుత్వం, ఎన్నికల హామీలు అమలు జరుపకుండా అదనంగా బారాలు మోపుతుందని పెనుగంచిప్రోలు మండల,సిపిఎం పార్టీ ఆందోళన వ్యక్తం చేసారు,కరెంటు స్మార్ట్ మీటర్లు పెట్టి ట్రూ ఆప్ చార్జీలు పెంచి ప్రజలపైన అదనపు బారాన్ని పెంచే ఒప్పందాన్ని నిరసిస్తూ పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విదానాలు రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని కరెంటు చార్జీలు తగ్గించాలని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కరపత్రాలు పంపిణి చేస్తూ ప్రజలకు వివరించారు. సేకి ఒప్పందం రద్దు చేయకుంటేప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయకుంటే దశలవారి పోరాటాలకు ప్రజలను సిద్ధం చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిసిపిఎం మండల కార్యదర్శి వల్లపుదాసూ గురవయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సి ఐ టీ యు మండల కార్యదర్శి దారా నాగేశ్వరావు సిపిఎం సీనియర్ నాయకులు గజ్జి పెద్దిరాజు, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు తురక కొండలు తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీకి పట్టుబడ్డ సబ్ ట్రైజరర్ సీనియర్ అకౌంటెంట్.

### 20 వేలు లంచం తీసుకుంటూ దొరికిన వైనం.



**కైకలూరు జూలై 19 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం శనివారం కైకలూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా 20,వెలు,లంచం తీసుకుంటూ కే హనుమంతరావు అలియాస్ ఆంజనేయులు ఏసీబీ అధికారులకు పట్టు పడ్డారు ఈ సందర్భంగా ఎసిబి, డి.ఎస్.పి సుబ్బరాజు మాట్లాడుతూ కైకలూరు గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ సుభాని, రెవెన్యూ శాఖలో పనిచేసే 9 సంవత్సరాల క్రితంపదవీ విరమణ చేయడం జరిగింది అప్పుడు శాలరీ పిక్ చేసిన కాలేదు పెన్షన్ ఫిక్స్ అయింది లేవు సంబంధించి ఏలూరు జిల్లా ట్రెజరీ కార్యాలయం నుండి కైకలూరు కార్యాలయానికి పెన్షన్ ఏరియర్ గ్రాడ్యూటీ 33 లక్షలు రావటం జరిగింది మూడు నెలలు తరువాత సాలరీ ఎకౌంటు పెన్షన్ ఎకౌంటు 33 లక్షలు బిల్లు చేయటానికి 66, వేలు డిమాండ్ చేయడం జరిగింది దీంతో షేక్ అబ్దుల్ సుభాని 55 వేలు ఇస్తానని గత నెలలోముందుగ పదివేలు ఇవ్వటం జరిగింది ఈ నెలలో తాను ఇస్తానన్నా డబ్బుల్లో ఇచ్చే సందర్భంలో ఏలూరు జిల్లా ఏసీబీ అధికారులతో సంప్రదించిన అనంతరం శనివారం మూడు గంటల సమయంలో మధ్యవర్తి ద్వారా 20వెలు రూపాయలు హనుమంతు అలియాస్ ఆంజనేయులు తీసుకుని ఫ్యాంట్ వెనక జేబీలు పెట్టుకోవడం జరిగింది ఏసీబీ అధికారులు వెంటనే పట్టుకుని జేపీ లో 20,000 ఆయన కుడిచేయను కెమికల్ టెస్ట్ ద్వారా చేయగా రంగు మారి లంచం తీసుకున్నట్టు నిర్ధారణ అవటంతో కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని, డి ఎస్ పి తెలియజేశారు. ఈ దాడులలో సిఐ లు బాలకృష్ణ, శ్రీనివాస్, వాసు కృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

## వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పించండి

### రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ కు అల్తాఫ్ రజా విజ్ఞప్తి



**ఇబ్రహీంపట్నం,జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్యాక్రాంతమైన వక్ఫ్ ఆస్తులను కాపాడి వాటిని ముస్లింల సంక్షేమానికి వినియోగించాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కు విజ్ఞప్తి చేశారు అల్తాఫ్ రజా. ఇబ్రహీంపట్నంలో ఉన్న వక్ఫ్ బోర్డు భూములను పరిశీలించారు. డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ పరిధిలో ఉన్న వక్ఫ్ బోర్డు భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్టిటిపిఎస్ నుండి వక్ఫ్ భూములకు సంబంధించి బోర్డుకు ఎలాంటి కనీస ప్రయోజనాలు లభించడం లేదని స్థానిక ముస్లిం నాయకులు ఆయనకు వివరించారు.అల్తాఫ్ రజా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కు అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూముల సంబంధించిన వివరాలను, వాటి గురించి చేస్తున్న పోరాటాలను తెలిపారు. ఆ భూములను పేద ముస్లింల సంక్షేమానికి వినియోగించాలని కోరారు. పూర్తి విచారణ చేయించి నివేదిక తయారు చేయిస్తామని ముస్లింలకు న్యాయం చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా అజీజ్ తెలిపారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అక్రమ్, సీఈవో మహమ్మద్ అలీ, ముస్లిం మైనార్టీ నాయకులు ఫతావుల్లా, మసూద్ అలీ జిన్నా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర



**మచిలీపట్నం జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో నిర్వహించారు. సిబ్బందికి ప్లాస్టిక్ పై అవగాహన కల్పించారు. కార్యాలయం చుట్టూ శుభ్రం చేశారు. పర్యావరణానికి ప్లాస్టిక్ హానికరమని ప్లాస్టిక్ ను తొలగించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత పని ప్రదేశాలను నిర్ధారించడానికి కార్యాలయంలో ప్లాస్టిక్ ను నిషేధించాలని జిల్లా అధికారి కఠినమైన సూచనలను జారీ చేశారు. ఉల్లంఘించాల్సిన సిబ్బందికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

## ప్రజాశక్తి విలేకరి నరేంద్రను పరామర్శించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్





**విజయవాడ పశ్చిమ జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన నరేంద్ర కి ఎడమ మోచేతికి ఆర్థో స్పెషలిస్టు డాక్టరు ఎమ్ జే నాయుడు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేశారు . అనంతరం భవానిపురం ప్రియదర్శిని కాలనీ లోని తనింట్లో విశ్రాంతి తీసుకుంటున్న విజయవాడ పశ్చిమ ప్రజాశక్తి విలేఖరి నరేంద్రను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పరామర్శించారు. ఏ పీ. ఎం.పీ .ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,వార్తా ప్రభ దినపత్రిక ప్రతినిధి యేమినేని వెంకట రమణ, కూటమి నేతలతో కలిసి ప్రియదర్శిని కాలనీలోని నరేంద్ర నివాసానికి వెళ్లి పరామర్శించారు.. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్తిపాటి శ్రీధర్ మాట్లాడుతూ నరేంద్ర త్వరితగతిన కోలుకోవాలని ఆయనకు అండగా ఉంటామని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం తరుపున ప్రత్తిపాటి శ్రీధర్ హామీ ఇచ్చారు. ఆలాగే నరేంద్ర త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు..

## క్రమశిక్షణతో కలిసి పనిచేయాలి



**కంకిపాడు జులై 19 (వార్తా ప్రభ, ప్రతినిధి)**టిడిపి కార్యకర్తలు క్రమశిక్షణతో కలిసి పనిచేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కంకిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రామ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు అధ్యక్షతన , యూనిట్ ఇంచార్జ్ కాకుమాను రమేష్ ప్రోత్సాహంతో కార్యాలయానికి 30 కుర్చీలు అందజేసిన గోగినేని రమణాన్ని, ఎన్టీఆర్ విగ్రహం, స్టాండ్ అందజేసిన యలమంచిలి కిషోర్ బాబుని, స్టాల్స్ ని అందజేసిన విక్రమ్, వెంకట్,పులి శ్రీను, రామారావుని అభినందించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం కార్యకర్తలు క్రమశిక్షణగా పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలు నిర్వహిస్తూ, తారతమ్యాలు, పేదభిప్రాయాలు, లేకుండా ఐక్యంగా పార్టీ బలోపేతానికి, నియోజవర్గం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కి పేరు పెంచేలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పులి శ్రీను, టిడిపి ప్రతినిధులు బాజీ, నాగేశ్వరరావు, శివ పార్వతి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను స్వచ్ఛందంగా నిషేధించాలి : కలెక్టర్ బాలాజీ

● పురపాలక సంఘ కార్యాలయంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర సమావేశం..

● ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..






**గుడివాడ,జూలై 19 (వార్తాప్రభ) :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా నిషేధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్థానిక మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి మనం నిత్యం వినియోగించే ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, పళ్ళెములు తదితర వస్తువులు అందుకు ప్రత్యామ్నాయంగా కాగితపు గ్లాసులు, చెక్క చెంచాలు, ఆకు పళ్ళెములు, స్టీల్ గ్లాసులు, గుడ్డ సంచులు తదితర వస్తువులతో ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థిని విద్యార్థుల ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ సంచులు, పాల ప్యాకెట్లు, గ్లాసులు, కప్పులు, ఆయిల్ ప్యాకెట్లు హానికరమని, వాటివలన క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నామన్నారు. మనకు తెలియకుండానే ప్లాస్టిక్ కవర్ లు వాడిన తర్వాత మురికి కాలువల్లో పడేస్తున్నామని, దానివల్ల మురికినీరు సజావుగా పారడం లేదన్నారు. ఆ నిల్వ ఉన్న నీటిలో దోమలు వంటి సూక్ష్మజీవులు వృద్ధి చెంది మలేరియా వంటి వ్యాధుల బారిన పడుతున్నామని గుర్తు చేశారు. పశువులు కూడా ప్లాస్టిక్ కవర్లో ఆహారం చూసి ప్లాస్టిక్ కవర్ తో సహా తినేస్తున్నాయని దీంతో పశువుల జీర్ణకోశ వ్యవస్థ దెబ్బతినడంతో పాటు పాడి పశువులు ఇచ్చే పాలల్లో కూడా క్యాన్సర్ కారకాలు కలిసిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకం నిరోధిస్తే పరిసరాలు కూడా సుందరంగా తయారవుతాయన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ప్లాస్టిక్ మయం అయిపోమాయని విచారం వ్యక్తం చేస్తూ, ఖర్చు తక్కువ, సులభంగా ఉంటుందని అందరూ ప్లాస్టిక్ కు అలవాటు పడ్డారన్నారు. మనం వివిధ కార్యక్రమాలు సందర్భంగా వాడుతున్న ప్లేట్లకు పైన ప్లాస్టిక్ పొర ఉంటుందని వేడి అన్నం అందులో పెట్టగానే కరిగిపోయి కడుపులో జీర్ణం కాదన్నారు. తాము చిన్నప్పుడు స్టీల్ గ్లాసులే వాడే వారమని ప్లాస్టిక్ వాడకం లేదన్నారు. కాస్త ఖర్చయినా పర్వాలేదు ప్లాస్టిక్ బదులుగా ప్రతి ఇంటిలో ప్రత్యామ్నాయ వస్తువులే వాడే విధంగా తల్లిదండ్రులకు కూడా చెప్పాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పరిసరాల పరిశుభ్రతకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని, స్వచ్ఛత ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యామ్నాయాలను వినియోగిస్తామని ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలంటూ అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎంపీడీవో విష్ణు ప్రసాద్, గాంధీ నగర్ మునిసిపల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి పాలనపై ప్రజా స్పందన భేష్ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-గుడివాడ లోని 27, 4, 5 వార్డుల్లో సుపరిపాలనకు తొలి అడుగు పర్యటన చేపట్టిన ఎమ్మెల్యే..





**గుడివాడ,జూలై 19 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పాలనకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పట్టణంలోని 27, 4, 5 వార్డుల్లో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆత్మీయ పలకరింపుల మధ్య శనివారం ఎమ్మెల్యే రాము నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఇంటింటికి వెళుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము, ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. తమ ప్రాంతాల్లో పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు వీధి వీధినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజక వర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగా క్షేమాలు తెలుసుకుంటున్నామన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పటికే చాలా అమలు చేశామని మిగిలిన హామీలు త్వరలోనే అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరాలను ప్రజలే మాకు చెబుతుండటం ఆనందదాయకమన్నారు. రానున్న నాలుగేళ్లలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఎమ్మెల్యే రాము అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబశివరావు, పోలాసి ఉమా, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, కంచర్ల సుధాకర్, యక్కలి మణిదీప్, కడియాల గణేష్, మిక్కిలినేని రమేష్, మజ్జాడ నాగరాజు, సయ్యద్ జబీన్, వంగపండు ఆదినారాయణ, ఇమ్మానియేలు, యేసుపాదం, కాగితా శివప్రసాద్, నిరంజన్, తులసీ రాణి, మల్లికా బేగం, కొడాలి బాలు, దేవేంద్రుడు, కనకంబరం, బడవల వెంకట హరి.. 28వ వార్డు టిడిపి నాయకులు పులవర్తి డేవిడ్, కొడాలి రాజా, రెడ్డి అప్పారావు, తేర్లీ రంగా, జయశ్రీ, గుడపాటి హనుమంతు, నూతక్ శ్రీనివాసరావు, బొక్క రమ ప్రసాద్, నాగరాజు, వీర శంకర్రావు, లంకపల్లి త్రినాధ్, రఫీ.. 4వ వార్డు టిడిపి నాయకులు బాలసాని భవాని శంకర్, కొడాలి అనిల్, కొడాలి బాలు, బాలసాని రఘుబాబు, విజయ్, కొత్త సీత, రెడ్డి గణేష్, వీర భవాని.. 5వ వార్డు టిడిపి నాయకులు తుమ్మల సుబ్బారావు, శ్రీ వెంకటేశ్వరరావు, రెడ్డి షణ్ముఖ, మూడెడ్ల సూర్యనారాయణ, సురేంద్ర, తిప్పా లక్ష్మి, భాగ్యలక్ష్మి, రోజా, మాదాల సునీత, వినోద్ కుమార్, సాయి కృష్ణ, కాజా శ్రీనివాస్, పట్టణ పరిధి లోని పలువురు పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే రాము వెంట ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ, మొవ్వ మండల శాఖ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరము



**గుడివాడ,జూలై 19 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టర్ సూచనల మేరకు శనివారం ఉదయం మొవ్వ మండలం కూచిపూడి లోని రవి ప్రకాష్ సిలికానాంధ్ర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రాంగణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ మరియు మొవ్వ సబ్ బ్రాంచ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మొవ్వ మండల ప్రభుత్వం అధికారుల సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా మొవ్వ మండలం తహసిల్దార్ కే మస్తాన్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఇందులో ప్రభుత్వ అధికారులు మొవ్వ సబ్ బ్రాంచ్ సిబ్బంది, సిలికాన్ ఆంధ్ర సిబ్బంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలను సహకరించిన అధికారులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ శంకర్ నాథ్ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ ట్రెజరర్ కొండపల్లి రాం బాలాజీ, మేనేజింగ్ కమిటీ మెంబర్ కొత్త గుండు రమేష్ మొవ్వ సబ్ బ్రాంచ్ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డి శివయ్య, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జె హనుమకుమార్, రోటరీ క్లబ్ సెక్రటరీ బిహెచ్విఆర్ఎస్ సాయి, డి టి రఘు డిప్యూటీ ఎమ్మార్వో, విజయ దుర్గ ఆర్ ఐ, శివప్రసాద్ మెడికల్ ఆఫీసర్,మొవ్వ సబ్ బ్రాంచ్ రెడ్ క్రాస్ మెంబర్స్ పి రమేష్, ఎం కామేశ్వరరావు, జి వెంకటరమణ, సత్య ప్రకాష్ పేషెంట్స్ రిలేషన్ ఆఫీసర్ సిలికానాంధ్ర, డిస్టిక్ కోఆర్డినేటర్ హరికృష్ణ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెరుకుమిల్లి గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ సమేత ఓంకారేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.....



**కృత్తివెన్ను,జూలై 19 (వార్తాప్రభ) :** చెరుకుమిల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అన్నపూర్ణ దేవి సమేత ఓంకారేశ్వర స్వామి ఆలయం, విగ్రహ ప్రతిష్ఠ అనంతరం మండల దీక్ష నేటితో పూర్తి అయిన సందర్భంగా శనివారం ఆలయంలో వేద పండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు అశ్లేష భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు చైతన్య మాట్లాడుతూ పరివార ప్రయుక్త దివ్య ప్రతిష్ఠ మహోత్సవ , మండలం పూజా మహోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు . తమ గ్రామా ఆలయాల్లో ఇటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామంలో పశు,పాడిపంటలుతో గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. అనంతరం సాయంత్రం 5:30 నిముషములకు మంగళ వాయిద్యాముల నడుమ స్వామి వారి ఊరేగింపు మహోత్సవం నిర్వహించారు.

# కానూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర






**మచిలీపట్నం,జూలై 19 (వార్తాప్రభ) :** మచిలీపట్నం మండలం కానూరు గ్రామ పంచాయతీ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ , వన్నారు కానూరు లోని పాఠశాల నందు కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ గ్రామా ప్రజలు , ఉద్యోగులతో స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి ప్రజలందరు కట్టుబడి ఉండాలని, చెత్తను డస్టబీన్ లో వేయాలని,ప్లాస్టిక్ వాడకం నిషేదించాలన్నారు , అలాగే అందరూ మొక్కలను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జీ దివి.మహేష్, పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, టీచర్స్ , బొమ్మిడి పెద ఏడుకొండలు , మోక.పెద వెంకన్న , ఫీల్డ్ అసిస్టెంట్ బోట్ల రాజేష్ , జీ విజయ్ కుమార్ , బుక్ కీపర్లు, ఆశ వర్కర్స్ , అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జెడి డిజైన్ అవార్డ్స్





**విజయవాడ,జూలై 19 (వార్తాప్రభ) :** జేడీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నగరంలోని స్వర్ణ కన్వెన్షన్ సెంటర్‌లో జెడి డిజైన్ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్యాషన్ షో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రముఖ డిజైనర్లు రూపొందించిన విభిన్నమైన వస్త్రాలను మోడల్స్ ధరించి క్యాట్ వాక్ లో ప్రదర్శించారు. దేశవ్యాప్తంగా 38 బ్రాంచ్‌లతో సేవలందిస్తున్న జేడీ ఇన్స్టిట్యూట్ తరపున డిగ్రీ, డిప్లమా చేస్తున్న విద్యార్థులు ఈ షోలో పాల్గొన్నారు. మొత్తం 18 మంది విద్యార్థులు రూపొందించిన కలెక్షన్లు ప్రదర్శనలో నిలిచాయి. గత నాలుగేళ్లుగా ఈ తరహా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమాన్ని మేనేజింగ్ ట్రస్టీ నీలేష్ దాలాల్, విజయవాడ సెంటర్ డైరెక్టర్ ఎస్. గిరి, వెంకటేష్‌ల సమన్వయంతో నిర్వహించారు. ఫ్యాషన్ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. యువతలో సృజనాత్మకతకు వేదికగా ఇలాంటి కార్యక్రమాలు నిలుస్తున్నాయనీ అన్నారు.

# వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శిగా బొట్లా రామారావు



**ఒంగోలు,జూలై 19 (వార్తాప్రభ) :** వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గా బొట్లా రామారావు ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బొట్లా రామారావు మాట్లాడుతూ ఈ నియామకం చేసిన వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, రీజినల్ కో ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వర రావు కి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి కి, మాజీ మంత్రి , కొండపి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కి, ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి కి మరియు యావన్మంది వైఎస్సార్సీపీ లోని హితులు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం తో ఈ పదవికి ఎంపిక చేసిన జగనన్నను మరలా ముఖ్యమంత్రి ని చేసే వరకు పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, వైసీపీ కార్యకర్తలలో ఒక్కడిగా మమేకమై మంచి ఫలితాలు సాధించే విధంగా పనిచేస్తానని బొట్లా పేర్కొన్నారు.

# మున్సిపల్ కార్మికుల డిమాండ్లు ప్రభుత్వంనెరవేర్చాలి




**తిరువూరు,జూలై 19 (వార్తాప్రభ) :** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ మద్దతు తెలిపింది. ఆపార్టీ పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ సభ్యులు ఆకుల రవి, మోటూరి చింతయ్య, పంతంగి శ్రీని వాసరావుతో కలిసి నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్న ట్లు చెప్పారు. ప్రభుత్వం వెంటనే యూనియన్ నాయకులతో చర్చలు జరిపి కార్మి కుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నాగేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు.

# ప్లాస్టిక్ కాలుష్యా ప్రమాదం నుంచి సమాజాన్ని తప్పించేందుకు కృషి చేయాలి:జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్



**కాకినాడ,జూలై 19 (వార్తాప్రభ) :** ప్లాస్టిక్ కాలుష్య ప్రమాదం నుంచి సమాజాన్ని తప్పించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి. వీరపాండ్యన్ పేర్కొన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కాకినాడ ఆనంద భారతి గ్రౌండులో జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టరు షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ట్రైనీ కలెక్టరు మానీషా తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా కాకినాడ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణ,ప్లాస్టిక్ పొల్యూషన్ కారణంగా జరిగే దుష్ప్రభావాలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను, పట్టణ మహిళలు వేసిన రంగోలిలను జిల్లా ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టరు, ఎమ్మెల్సీ, ట్రైనీ కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్ మాట్లాడుతూ...ప్లాస్టిక్ వస్తువులు వినియోగించడం ద్వారా ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించుకుని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజం తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ప్రస్తుత రోజుల్లో ఈ సమాజానికి ప్లాస్టిక్ పొల్యూషన్ తో పెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు.ఈ ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నియంత్రించాలని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులు వాడకం అనేది ఒక రోజుతోనే సాధ్యం కాదని, మన అందరి దయనందిని జీవితంలో ఒక పద్ధతి ప్రకారం చిన్న చిన్న మార్పులతో ప్లాస్టిక్ వస్తువు వాడకాన్ని నియంత్రించవచ్చుని ఆయన వివరించారు. దీని ద్వారా ఈ కాకినాడ పట్టణం, కాకినాడ జిల్లా ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందన్నారు.తమ వార్డు,గ్రామం,తమ ఇంటి పరిసరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేలా ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ పొల్యూషన్ అంతం చేసేందుకే చేపట్టవలసిన చర్యలను ప్రజలకు అందరికీ అర్థమయ్యేలా స్టాల్స్ ఏర్పాటు చేశారని, రంగోలిలు వేశారని మెప్మా మహిళా సంఘాల సభ్యులను జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు. ఈ సందర్భంగా కాకినాడ పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి, రంగోలిలో పాల్గొన్న మహిళలను,ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు జిల్లా ప్రత్యేక అధికారి వీర పాండ్యన్, జిల్లా కలెక్టరు షణ్మోహన్ ఎమ్మెల్సీ పద్మశ్రీ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేపీ. సుధాకర్,మెప్మా పీడీ బి.ప్రియంవద, డీఎం అండ హెచ్ఓ డా.జె.నరసింహ నాయక్,ఎంహెచ్ఓ డా.కె.పృధ్వీచరణ్, సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయవరం లో ఇంటింటికీ కాగిత బూరగడ్డ



**పెడన,జూలై 19 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం రాయవరం గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటికి టీడీపీ" కార్యక్రమంలో శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయం తెలుసుకొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుంది ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాము. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అందించాము. తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా అంతమందికి కూడా ఒక్కొక్కరికి రూ. 13 వేలు తల్లుల ఖాతాలకు జమ చేశాము. పాఠశాలలో మెరుగైన సదుపాయాల కోసం రూ. 2 వేలు ఉపయోగిస్తున్నాము. త్వరలోనే రైతుల్ని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నాము. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూడా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కోలపల్లి రజిని కూటమి నాయకులు మునగాల భాస్కర్ బట్టు భవనారాయణ చిన్నం వెంకటేశ్వరరావు మునగాల మార్కండేయులు గోపి నాగబాబు ఎన్ ఏ బేగ్ సిరివెళ్ల శ్రీను బాసం శెట్టి శ్రీను కటకం నాగమల్లేశ్వరరావు బత్తిన వీరబాబు శయన సోమయ్య పోతుల రాము జన్ను ప్రసాద్ తోట వేణు పుప్పాల సురేష్ కత్రెడ్డి నాగ మురళి సమ్మెట రాఘవ ప్రసాద్ మురాల నాని సమ్మెట శేఖర్ గంజాల కృష్ణమోహన్ మురాల ధనుష్ గళ్ళ నాగేశ్వరరావు నారగం వాసు మురాల హరి కొల్లూరి నాగరాజు పామర్తి సాయి కోలపల్లి జగదీష్ భూపతి సాయి ప్రసాద్ సాతా నాని కోళ్ల నాగ రాజు బొర్రా నాగరాజు, వాకా శ్రీను మట్ట శ్రీను పోలగాని గోపాలరావు తమ్మిశెట్టి వెంకటేశ్వరరావు కాగితాల లోకనాథం కొనకళ్ళ కోట్లు పామర్తి చిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివీస్ లేబరేటరీ సేవలు అభినందనీయం - మండలి బుద్ధప్రసాద్

● రూ 32లక్షలతో దివీస్ ల్యాబ్ ఏర్పాటు చేసిన జలప్రసాదం ఆర్వో ప్లాంట్లను ప్రారంభం.




**మోపిదేవి/అవనిగడ్డ,జూలై 19 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయమునకు వచ్చు భక్తుల సౌకర్యార్థం దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ జల ప్రసాదం వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కొనియాడారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యం ఏర్పాటు చేసిన జల ప్రసాదం మంచినీటి ప్లాంట్లను శనివారం బుద్ధప్రసాద్ పూజాకార్యక్రమాల అనంతరం ప్రారంభించారు. ఆలయానికి చెందిన కోనేరులో అలాగే టీటీడీ కల్యాణ మండపంలో దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దివి మురళీకృష్ణ రూ 32 లక్షలతో జల ప్రసాదం పేరిట ఆర్వో వాటర్ ప్లాంట్లను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రెండు ఆర్వో ప్లాంట్లను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభించారు. దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ ప్రతినిధులు నగేష్, శ్రీనివాసరావులను ఈ సందర్భంగా ఆలయం తరుపున బుద్ధప్రసాద్ , సహాయ కమిషనర్ శ్రీరామ వరప్రసాద రావు ఘనంగా సత్కరించి, శ్రీ స్వామివారి చిత్రపటాన్ని , తీర్థప్రసాదాలను అందజేశారు.

# రెండో రోజు వైభవంగా శాకంబరి ఉత్సవాలు..

● అంగరంగ వైభవోపేతముగా మేళతాళములతో కోలాటం నృత్యములతో శ్రీ అమ్మవార్లకు సారె సమర్పణ..



**గుడివాడ,జూలై 19 (వార్తాప్రభ) :** గౌరీ శంకర్ పురం లో వేంచేసియున్న శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం నందు ఆషాడ మాసం శాకాంబరి ఉత్సవములు సందర్భంగా శ్రీ గంగా పార్వతీ అమ్మవార్లకు శనివారం ఉదయం మాతృశ్రీ మండలి మరియు శ్రీ పద్మావతి భజన సమాజం బృందముచే అంగరంగ వైభవోపేతముగా మేళతాళములతో కోలాటం నృత్యములు తో శ్రీ అమ్మవార్లకు సారెను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమమును అత్యంత వైభవముగా నిర్వహించిన భక్త బృందం ఆర్గనైజర్లు చింతపల్లి విజయలక్ష్మి సంకుల దుర్గంబ చిన్ని లక్ష్మీ శివజ్యోతి శ్రీ మహాలక్ష్మి గురు సాయి భజన మండలి మరియు శ్రీ దాసాంజనేయ భజన మండలి సభ్యులను కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు ప్రత్యేకముగా అభినందించారు. శ్రీ అమ్మవార్ల కృపాకటాక్షములతో గుడివాడ పట్టణ ప్రజానీకం మరియు యావన్మంది భక్తులు సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ చింతపల్లి విజయ ప్రసాద్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలి రాధాకృష్ణ పై మాటల దాడిని తీవ్రంగా ఖండించిన భేరి రామచందర్

● వెంటనే క్షమాపణ చెప్పాలి. ● యాదవులపై, బీసీలపై దాడులు చేస్తే మాటలతో కాదు ఓట్లతో కొడతాం... ఖబడ్దార్: బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్, జూలై 19 (వార్తాప్రభ) :** బీసీ వర్గాల ఆత్మీయ నేత మండలి రాధాకృష్ణ యాదవ్ పై మాటల దాడిని త బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్. మైనంపల్లి హనుమంతరావు గారు యాదవులని బీసీలను తక్కువ చేసి మాట్లాడితే యాదవులు, బీసీలు ఏకమై రాబోయే ఎలక్షన్లో అగ్రవర్ణాలకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. తక్షణమే మైనంపల్లి హనుమంతరావు మండలి రాధాకృష్ణ యాదవ్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. అలా జరగని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు మైనంపల్లి ఇంటి ముందు ధర్నా చేస్తామని చెప్పడం జరిగింది. ఇలాంటి నీచ నికృష్ట రాజకీయాలు మానుకోవాలని అని వారు అన్నారు. మైనంపల్లి హనుమంతరావు ఇంకోసారి యాదవుల జోలికి.. బీసీల జోలికి రావద్దు... ఖబర్దార్ అని హెచ్చరించారు. యాదవులను బీసీలను చులకనగా చూస్తే వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు చేస్తామని మాటలతో దాడులు చేయమని ఓటు బ్యాంకుతో పోటు పొడుస్తామని, తిరిగి కోలుకోవడానికి జీవిత కాలం పడుతుందని భేరి హెచ్చరించారు. ఏ నాయకుడు కూడా బీసీలతో పెట్టుకోవద్దు అని అనుకునేలా చేస్తామని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో బీసీల ఐక్యత బీసీల పోరాట పటిమ ఏంటో చూపిస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీ నాయకుల ఆగమనం,బీసీల రాజ్యాధికారం తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ హైదరాబాద్ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు మరియు బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సంఘటనను ఖండించారు.

# చేతివృత్తులకు చేయూతగా విశ్వకర్మ యోజన పథకం: ఆకాశవాణి రీజినల్ న్యూస్ హెడ్ హెన్రీ రాజ్





**విజయవాడ తూర్పు, జూలై 19 (వార్తాప్రభ) :** సాంప్రదాయ కళాకారులు మరియు చేతివృత్తుల వారికి ఆర్థిక మద్దతు ఇవ్వడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం విశ్వకర్మ యోజనను ఉపయోగించుకోవాలని ఆల్ ఇండియా రేడియో ప్రాంతీయ వార్తా విభాగం అధిపతి హెన్రీ రాజ్ శనివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్ లో 'మై భారత్' వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఒక రోజు వర్క్‌షాప్‌లో లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు. 'మై భారత్' వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా హాజరైన హెన్రీ రాజ్, విశ్వకర్మ యోజన సాంప్రదాయ కార్మికుల నైపుణ్యాలను దేశాభివృద్ధికి ఉపయోగించుకునేలా రూపొందించబడిందని ,దేశ పురోగతికి దోహదపడటానికి ప్రతి వ్యక్తి వ్యవస్థాపకుడిగా మారాలని సూచించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత సోషల్ మీడియా తప్పుడు కథనాల ఉచ్చులో పడకూడదని, ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని దేశాభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా, జిల్లా యువజన అధికారి (మై భారత్) సుంకర రాము కూడా యువత ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని కోరారు. పీఎంఈజీపీ (ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం) గురించి వివరిస్తూ భవానీపురం ఎస్ బీ ఐ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ యువత ఆలోచన ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా పీఎంఈజీపీ పథకాన్ని ఉపయోగించుకొని పరిశ్రమలను స్థాపించే దిశగా అన్ని రంగాలలో అవకాశాలను అన్వేషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, యూనియన్ బ్యాంక్ భవానీపురం మేనేజర్ సుజన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పథకం పీఎం ఆవాస్ యోజన క్రింద పేదలు ఇళ్ల నిర్మాణానికి 1.8 లక్షల వరకు సబ్సిడీలను పొందవచ్చని, లబ్ధిదారులు మరిన్ని వివరాలకోసం సమీప బ్యాంకులను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. దూరదర్శన్ న్యూస్ ఆంధ్రా రీజియన్ ఎడిటర్ పురుషోత్తం రెడ్డి సహా స్థానిక ప్రజలు , యువత ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు.వర్క్‌షాప్‌లో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ భారత ప్రభుత్వ వివిధ పథకాలకు సంబంధించిన పుస్తకాల స్టాల్‌ను ఏర్పాటు చేసింది. అదేవిధంగా 11 సంవత్సరాల ఎన్.డి. ఏ.ప్రభుత్వ పాలన మరియు పురోగతిపై సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ ప్రచురించిన పుస్తకం కూడా వర్క్ షాప్ లో విడుదల చేశారు .

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచుదాం



**పెడన,జూలై 19 (వార్తాప్రభ) :** కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ మై భారత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం పామర్రులో జరిగింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు తల్లికి వందనం పేరుతో ఆంధ్ర ప్రదేశ్ లో అనేక చోట్ల ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా మేరా యువ భారత్ మై భారత్ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో ఏక్ పెడ్ మాకే నామ్ తల్లికి తల్లి పేరుతో ఒక మొక్క నాటండి అనే కార్యక్రమం చేయడం జరిగింది ముందుగా ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్సి స్కూల్ విద్యార్థులకు నాలెడ్జ్ కాంపిటీషన్స్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఐ రాజేంద్రప్రసాద్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సెభాష్టియన్ స్టాఫ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు ఎన్ జీ వో అకూరి శ్వేత మొదలగువారితో కలిసి మొక్కలు నాటడం జరిగింది అనంతరం ఏక్ పెడ్ మాకే నామ్ ప్రతిజ్ఞ నువిద్యార్థులతో చదివించడం జరిగింది


# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి



**తిరువూరు,జూలై 19 (వార్తాప్రభ) :** పట్టణంలో మధిర రోడ్డు వాహనాలకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనం లను ఆపి వాహనదారులకు పలు సూచనలు చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా లైసెన్స్ బండికి సంబంధించిన అనుమతి పత్రాలు కలిగి ఉండాలి ముఖ్యంగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలి ఎవరైనా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే బండి సీజ్ లైసెన్స్ రద్దు చేసి వాహన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం హెల్మెట్ ధరించడం ద్వారా మనకు ప్రాణ నష్టం జరగదు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే రోడ్డు ప్రమాదాల్లో చాలామంది యువకులు తన విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు హెల్మెట్ ధరిద్దాం మన ప్రాణాలు కాపాడుకుందాం అని సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు బాబు వాహనదారులకు తెలియజేశారు

# తొలి క్లస్టర్ సమావేశం నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..






**కర్నూలు,జూలై 19 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగలదిన్నె గ్రామంలో ఈరోజు తొలి క్లస్టర్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది . ఈ క్లస్టర్ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్సన్ అధ్యక్షత వహించడం జరిగినది.ఈ క్లస్టర్ పరిధిలోకి నాగలదిన్నె, పూల చింత, నది కైరవాడి, కొత్త కైరవాడి గంగవరం, జొహరాపురం, పెద్ద కొత్తలి,చిన్న కొత్తలి పాఠశాలల ప్రధానోపాధ్యా యులు మరియు ఉపాధ్యాయులు దాదాపు 60మంది పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీం పురం గ్రామ ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ ప్రసాద్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.ఈ క్లస్టర్ సమావేశంలో సి మరియు డి గ్రూపు పిల్లల అభివృద్ధి, టీచర్స్ హ్యాండ్ బుక్ తదితర అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది.

# నూజివీడు పురపాలక సంఘంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..





**నూజివీడు,జూలై 19 (వార్తాప్రభ) :** నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో శనివారం 'ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..పర్యావరణాన్ని రక్షిద్దాం...' పై అవగాహన ర్యాలీలు, మానవహారం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, ఆర్ ఐ నరసింహారావు, వార్డు శానిటేషన్ & ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు, ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు, ఎన్జీవో లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దారిద్ర్యం... నరకప్రాయం!

● అభివృద్ధి కి నోచుకోని విజయవాడ-విసన్నపేట ఆర్ అండ్ బి రహదారి ● కందులపాడు అడ్డ రోడ్డు నుంచి కోడూరు వరకు అడుగడుగునా రోడ్డు గుంతలమయం ● ప్రమాదాల బారిన పడుతున్న ద్విచక్ర వాహన దారులు ● నిర్వహణ పట్టని అధికారులు, పాలకులు









**జి. కొండూరు,జూలై 19 (వార్తాప్రభ) :** విజయవాడ -విసన్నపేట ఆర్ అండ్ బి ప్రధాన రహదారిని 'దారి'ద్ర్యం వదలడం లేదు.కళ్లకు కట్టినట్టు 'దారు'ణాలు తారసపడుతున్నా ఎవరికీ పట్టడంలేదు.ఈ రోడ్డు నిర్వహణను గాలికొదిలేయడంతో మాయ'దారి' వాహన చోదకులు,పాదచారులకు ప్రత్యక్ష నరకం చూపుతోంది.ఈ రహదారిపై గజానికో గుంట ఏర్పడింది.అక్కడక్కడ చెరువును తలపిస్తోంది. ముఖ్యంగా కందులపాడు అడ్డరోడ్డు-కోడూరు మధ్యలో రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు భయానకంగా దర్శనమిస్తున్నాయి.ఈ రహదారిలో ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు.భారీగా ఏర్పడిన గుంతలలో వర్షపు నీరు చేరి ఉండటం వల్ల వాహనదారులు ఎంత లోతు గుంతలు ఉన్నాయో అంచనా వేయలేకపోతున్నారు.రాత్రివేళ ఈ రహదారిలో ఫ్యామిలీతో వెళుతున్న ద్విచక్ర వాహనదారులు మురికి గుంతలలో పడిపోతున్నారు. కందులపాడు అడ్డరోడ్డు వద్ద, కందులపాడు గ్రామపంచాయతీ సమీపంలో, చేగిరెడ్డిపాడు సమీపంలో, వెల్లటూరు గ్రామంలోని కృష్ణ వాటర్ సంపు వద్ద, గ్రామ ప్రధాన కూడలిలో రహదారిపై భారీ గుంటలు ఏర్పడ్డాయి.వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ఈ రోడ్డుపై నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి. రహదారిపై పడిన గోతుల్లోకి మురుగు నీరు చేరి ఉండటంతో వాహనాలు వెళ్లి వచ్చేటప్పుడు ఆ నీరు స్థానికుల పైకి చిమ్ముతోంది.వాహనాలు మరమ్మతులకు గురికావడంతో పాటు సమయం కూడా వృథా అవుతోందని ప్రయాణికులు చెబుతున్నారు.ఈ రహదారిపై నిత్యం ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకో వడంలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రహదారికి ఇరువైపులా పక్కాడ్రైనేజీలు నిర్మిస్తే సమస్య కొంత పరిష్కారం అవుతుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ఈ రహదారిపై ప్రయాణం చేయలేక ప్రజలు నరకం చూస్తున్నారు.

**మంజూరైన నిధులు క్యాన్సిల్:** గతంలో ఈ రహదారి అభివృద్ధి పనులకు మంజూరైన సుమారు రూ. 40 కోట్లు నిధులు క్యాన్సిల్ అయినట్లు సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.గతం ప్రభుత్వం హయాంలో ఏవైతే అభివృద్ధి పనులు మంజూరైయ్యాయో ఆ పనులు 25 శాతం కన్న తక్కువ చేసినట్లయితే ఆ పనులన్నీ క్యాన్సిల్ అయ్యాయని అధికారులు వెల్లడించారు.అందులో భాగంగానే జి.కొండూరు మండలం కందులపాడు అడ్డరోడ్డు నుంచి మైలవరం మండలం వెల్వడం అడ్డరోడ్డు వరకు 16.5 కిలోమీటర్ల మేర జరగాల్సిన విజయవాడ -విస్సన్నపేట అడ్డరోడ్డు అండ్ బి రహదారి పనులు నిలిచిపోయాయి.రహదారి అభివృద్ధి పనులు చేపట్టాలంటే మళ్ళీ కొత్తగా ప్రపోజల్ పెట్టాలని తెలిపారు. ప్రస్తుతం మెయింటినెన్స్ నిధులతోనే మరమ్మత్తులు చేపట్టాల్సి ఉందని త్వరలో టెండర్లు పిలిచే అవకాశం ఉందని ఆర్ అండ్ బి ఏఈఈ వెల్లడించారు.

# ప్రగతి సూచికల లక్ష్యాల సాధనకు కృషిచేయండి..

● పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు స్వర్ణాంధ్ర వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేయండి ● మనిషి మనుగడకు కీలకమైన నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి ● భూగర్భ జలాలను విచ్చలవిడిగా వినియోగించకుండా అవగాహన కల్పించాలి ● స్వయం సహాయ సంఘాల రుణాల మంజూరుతో పాటు సద్వినియోగమూ కీలకమే ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జూలై 19 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా, నియోజకవర్గాల వారీగా దార్శనిక ప్రణాళికల రూపకల్పన జరిగిందని, శాఖల వారీగా కీలక పురోగతి సూచికలు (కేపీఐ)లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. శనివారం కలెక్టర్ లక్ష్మీశ.. గ్రామీణ నీటి సరఫరా, భూగర్భ జలాలు, ఇరిగేషన్, సెర్ప్, మార్కెటింగ్, రవాణా శాఖల అధికారులతో స్వర్ణాంధ్ర విజన్ - కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ), స్థూల విలువ జోడింపు (జీవీఏ) పెంపు లక్ష్యాలకు అనుగుణంగా శాఖల వారీగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా, సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సూచికల్లో ప్రగతి మొత్తం జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. ప్రగతి సూచికల్లో పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. 30 శాఖలకు సంబంధించి 523 కీలక ప్రగతి సూచికలు ఉన్నాయని.. మార్కెటింగ్‌కు సంబంధించి రెండు సూచికలు అయిన మార్కెట్ ఫీజు, ఈ-నామ్ వాణిజ్య విలువ పెంపుపై దృష్టిసారించాల్సిన అవసరముందన్నారు. అదేవిధంగా గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్‌కు సంబంధించిన సూచికలపై మాట్లాడుతూ మనిషి మనుగడకు, ఆర్థికాభివృద్ధికి నీటి వనరుల పరిరక్షణ కీలకమని ఈ నేపథ్యంలో భూగర్భ జలాలపెంపుపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, విచ్చలవిడి వినియోగానికి కళ్లెం వేయాల్సిన అవసరముందన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఆయకట్టు స్థిరీకరణతో పాటు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ అధిక ఆదాయం వచ్చే పంటలు దిశగా ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. భూగర్భజల శాఖకు సంబంధించి రెండు, నీటి వనరుల నిర్వహణకు సంబంధించి అయిదు సూచికలు ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే వ్యవస్థలపై పటిష్ట పర్యవేక్షణ అవసరమని, మార్గదర్శకాలకు అనుగుణంగా నీటి వనరుల (వాటర్ సోర్సుల) వద్ద ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ పేదరిక నిర్మూలనకు సంబంధించి స్వయం సహాయక సంఘాలకు సకాలంలో బ్యాంకు రుణాలు మంజూరయ్యేలా చూడాలని, ఆ రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక సాధికారత దిశగా ప్రోత్సహించాలన్నారు. ప్రతి శాఖా నిర్దేశించిన గడువులోగా ప్రగతి సూచికల్లో సాధించిన పురోగతిని స్వర్ణాంధ్ర వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేయాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో సీపీవో వై.శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, మార్కెటింగ్ ఏడీ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థలో రైతులకే అత్యంత ప్రాధాన్యం

-రంగన్నగూడెం పి.ఎ.సి.ఎస్. ప్రమాణ స్వీకారోత్సవం



**హనుమాన్ జంక్షన్,జూలై 19 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలోని శ్రీ నేతాజీ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పి.ఎ.సి.ఎస్.) నూతన ఛైర్మన్ గా కనకవల్లి శేషగిరిరావు, డైరెక్టర్లుగా సముద్రాల వరప్రసాద్, గండి శ్రీనివాసరావులు ఈరోజు సాయంత్రం సహకార భవనంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకుల సమక్షంలో వేద పండితులతో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం కమ్యూనిటీ హాలులో నూతన పాలకవర్గ సభ్యులకు పండగ వాతావరణంలో అభినందన సభ నిర్వహించారు.



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. విజయానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన యాదవ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్, రాష్ట్ర విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ ముప్పసాని రామకృష్ణ,ప్రముఖ న్యూట్రీషియన్ వాడకుప్ప సుధాకర్ తదితరులు...
-విజయవాడ,జూలై 19 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# నూజివీడు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా కుంపటి అరుణ.

బిజెపి నాయకురాలికి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న బిజెపి శ్రేణులు



**నూజివీడు : జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బిజెపి కి కేటాయించటపై బిజెపి శ్రేణులు తమ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పార్టీ నాయకులు మాటూరి రవికాంత్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గం లో అత్యంత ప్రాధాన్యత కల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బిజెపికి కేటాయించటం హర్షనీయమన్నారు. ఉన్నత విద్యావంతురాలు కుంపటి అరుణ చైర్ పర్సన్ గా బిజెపి ఎంపిక చేయటం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలనీ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి. వి. ఎన్. మాధవ్, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు,మంత్రి కోలుసు పార్ధ సారధి ,రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శులుశ్రీ తపన చౌదరి గారు, జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కుంపటి అరుణ, పార్టీ సీనియర్ నాయకులు బోను అప్పారావు, గోగినేని శ్రీనివాస కుమార అప్పారావు, ఎం. రాజశేఖర్,మాటూరి రవికాంత్, మాటూరి ప్రసాద్, బావరాజు పుల్లారావు, మాగంటి వాసు మాస్టర్,కొవ్వలి బాబురావు,నక్కా నాగ శివ, పార్టీ నాయకులు కంచర్ల కృష్ణ, అనమాల నాగేశ్వరరావు, సాయిన సత్యనారాయణ, అంబటి మల్లేశ్వరరావు, దోసపాటి మల్లిఖార్జున జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవస్థాపక దినోత్సవం.




**మచిలీపట్నం :జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం బ్యాంక్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. 1908 జూలై 20న మహారాజా సయాజీరావ్ గైక్వాడ్ III స్థాపించిన బ్యాంక్ ఆఫ్ బరోడా, భారతదేశంలోని ప్రముఖ వాణిజ్య బ్యాంకులలో ఒకటి. 63.97% వాటాతో ఇది ప్రధానంగా భారత ప్రభుత్వంకు చెందినది. బ్యాంక్ 17 దేశాల్లోని 5 ఖండాల్లో విస్తరించిన 70,000 టచ్ పాయింట్లు ద్వారా డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 165 మిలియన్లకు పైగా గ్లోబల్ కస్టమర్లకు సేవలందిస్తోంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు అన్ని బ్యాంకింగ్ ఉత్పత్తులు సేవలను సులభంగా, అవాంతరాలు లేకుండా అందిస్తాయి. బ్యాంక్ యొక్క దృష్టి విభిన్న కస్టమర్ల ఆశయాలకు సరిపోతుంది వారి లావాదేవీలలో నమ్మకం భద్రతను కలిగించాలనే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఇది భారతదేశపు ప్రముఖ జాతీయీకృత బ్యాంక్ రెండవ అతిపెద్ద పబ్లిక్ సెక్టార్ బ్యాంక్. దేశవ్యాప్తంగా 8,687 శాఖలు 11,000 %ాూవీ%లు కలిగి ఉన్న మా విస్తృత నెట్‌వర్క్‌ను మేము గర్వంగా నిర్వహిస్తున్నాము. అంతర్జాతీయంగా 17 దేశాల్లో మా ప్రాముఖ్యతతో మేము "ఇండియాస్ ఇంటర్నేషనల్ బ్యాంక్" అనే బిరుదును పొందాము. మా బ్యాంక్ ఐ బి ఈ ఎక్స్ ఇండియా 2025 బి ఎఫ్ ఎస్ ఐ టెక్నాలజీ అవార్డ్స్ వంటి పురస్కారాలను పొందింది మరియు 2024-25 ఆర్థిక సంవత్సరానికి డిజిటల్ పేమెంట్స్ అవార్డ్లో పబ్లిక్ సెక్టార్ కేటగిరీలో రెండవ స్థానం సాధించింది. ఈ అవార్డులు ఆర్థిక సేవల విభాగం (%ణఖీ%), ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా అందించబడ్డాయి. మార్చి 2025 నాటికి ?27.00 లక్ష కోట్లకు మించి మొత్తం వ్యాపారం మరియు ?19,581 కోట్ల నికర లాభంతో, మా ఆర్థిక బలాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. ఇది మా నాణ్యతకు, దేశీయంగా మరియు అంతర్జాతీయంగా విస్తృత బ్యాంకింగ్ అవసరాలను మద్దతు ఇచ్చే సామర్థ్యానికి నిదర్శనం. ఈ కార్యక్రమములో చీఫ్ మేనేజర్ , బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భాని పురస్కరించుకుని , మచిలీపట్నం శాఖ చీఫ్ మేనేజర్ ప్రజలను బ్యాంకు అందిస్తున్నన్ను సేవలు వినియోగించుకోవాలని కోరడమైనది. ముఖ్యంగా బ్యాంకు ప్రజల అవసరాలు అనుగుణంగా గృహ రుణాలు, విద్యా రుణాలు, వ్యవసాయ రుణాలు, వాహన రుణాలు, వ్యాపార రుణాలు, బంగారం పై రుణాలు అక్కర్షణీయమైన వడ్డీ రేట్ల కు ఇస్తుంది అని పేర్కొన్నారు.

## వీరవరం సొసైటీ నూతన అధ్యక్షుడు తోట గాంధీ ప్రమాణ స్వీకారం



**కిర్లంపూడి జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ అధ్యక్షుడిగా తోట గాంధీని ఎన్నుకున్నారు సభ్యులుగా నామసాని త్రాసు మడుగుల సూర్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు,జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్,కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ బస్వా వీరబాబు,భూపాలట్నం ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. అనంతరం ఎంపీపీ తోట రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిధులు మాట్లాడుతూ పరపతి సంఘ కార్యకలాపాలను పారదర్శకంగా,రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన పాలకవర్గం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో పాటు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీని పలువురు నాయకులు పూలమాలలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అడపా భరత్ బాబు,ఎస్వీఎస్. అప్పలరాజు,మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు కూటమి నాయకులు వీరంరెడ్డి కాశీబాబు,గుడాల రాంబాబు,తూము కుమార్,పట్టు చంటిబాబు,గరగ గోవింద్,అల్లు శివరామకృష్ణ, తోట విష్ణు మూర్తి,కంటా శ్రీను ఎరికిరెడ్డి బాబ్జి,గోడే బాల నంది బాలకృష్ణ, ఉలిసి అయిరాజ్,గంధం ప్రభాకర్,గోకేడ రాజా,అరిణే రాజేష్,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

## చిన్నవర్షానికే రోడ్ల ముంపా?....
## -ఇదేనా నగరాభివృద్ధి



**కాకినాడ, జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల నగరంలో ముంపుబారిన పడకుండా వుండేందుకు పలు మేజర్ డ్రెయిన్లలో పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. ఈ దశలో పలుచోట్ల స్థానిక ఎమ్మెల్యే కొండబాబు ఆధ్వర్యంలో అట్టహాసంగా పనులు ప్రారంభించారు. గత కొంతకాలంగా కాకినాడ నగరంలో పలు ప్రధాన ప్రాంతాలన్నీ ఆక్రమణలకు గురవుతున్నాయి. ఈ తరుణంలో కొందరు ఏకంగా డ్రెయిన్లమీద ర్యాంపులు నిర్మించి వ్యాపారాలు సాగిస్తున్నారు. వీటిపై సమాచారం అందించాల్సిన సచివాలయ సిబ్బంది మీనమేషాల్లెక్కిస్తుంటే, వాటిని కూల్చవద్దని, డ్రెయిన్లలో పూడికతీత పనులు చేపట్టవద్దని కోరుతూ కొందరు స్థానిక టీడీపీ నాయకులు అడ్డుకోవడం విశేషం. విషయానికొస్తే నగరంలో శనివారం సాయంత్రం 4గంటల ప్రాంతంలో పది నిమిషాలపాటు వర్షం కురిసింది. వర్షం కురిసి తక్కువ సమయమైనప్పటికీ మెయిన్ రోడ్డు, సినిమారోడ్డు, తిలక్ వీధి, కల్పనసెంటర్ తదితర ప్రాంతాలన్నీ వానధాటికి ముంపునకు గురయ్యాయి. రోడ్లపై మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. మున్సిపల్ విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించిన పూడికతీత పనులు ఏ మేరకు చేపట్టారో ఇప్పటికైనా అధికారులు తెలుసుకోవాలి. కొందరైతే పూడిక తీసే సమయంలో సమీప దుకాణాలవద్ద గ్రిల్స్ ఏర్పాటుచేస్తామంటూ సొమ్ములు కూడా వసులు చేశారు. పూడికతీత పనులను పర్యవేక్షించే నాధుడే లేకపోవడంతో ఇలా కొందరు తూతూమంత్రంగా కొనసాగాయనడంలో సందేహం లేదు. ప్రజారోగ్యవిభాగం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల మధ్య సమన్వయలోపం కారణంగా ఆక్రమణలు కూల్చడానికి వెనుకంజ వేస్తున్నారు. దాంతో ఆక్రమణలు అధికమై ముంపునకు కారణంగా నిలుస్తున్నాయి. ఇప్పటికైనా ఈ వ్యవహారంపై సిటీ ఎమ్మెల్యే దృష్టి సారించకపోతే స్మార్ట్ సిటీ పేరుకు మచ్చఏర్పడే అవకాశముందని నగరవాసులు పేర్కొంటున్నారు.

## సంక్లిష్ట గుండె సమస్యలకు నూతన పరిష్కారం కనుగొన్న కె.ఎల్.యు పరిశోధనా విద్యార్థిని శ్రేయ



**గుంటూరు, జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కె.ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఫార్మసీ కళాశాలలో పరిశోధన విద్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత చికిత్సలతో నూతన పరిష్కారాలను కనుగొన్నట్లు కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి పసుపుల మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై పరిశోధన చేసిన శ్రేయ కొసనం గుండెకు ఏర్పడే పలు రకాల సమస్యలకు సాంప్రదాయ మొక్కల నుండి పలు రకాల ఔషధాలు తయారు చేయవచ్చుననే పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. అందుకు గాను శ్రేయ కొసనం కెఎల్ ఫార్మసీ కళాశాల నుండి పిహెచ్‌డి డిగ్రీని అందుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనను మెడికల్ పరిభాషలో 'ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమోయిల్ డెరివేటివ్ ఫ్రమ్ అగనోస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా - రిపెర్ఫ్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెల్ లైన్ వాలిడేషన్ యూజింగ్ హెచ్9సి2 కార్డియో మయోసైట్స్' అని పేర్కొంటారన్నారు. తన థీసిస్‌కు గాను కె.ఎల్.యు ఫార్మసీ కళాశాల వారు శ్రేయ కొసనంకు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు తెలిపారు. సాంప్రదాయ ఔషధ మొక్కల నుండి నెట్‌వర్క్ ఫార్మకాలజీ ద్వారా బహుళ-లక్ష్య చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్లు తెలిపారు. హెచ్9సి2 సెల్ నమూనాలలో ప్రయోగాత్మక ధ్రువీకరణతో గణన అంచనాను కలపడం ద్వారా, ఆమె పని అనువాద, బహుళ విభాగ విధానాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమగ్ర అధ్యయనం సాంప్రదాయ వైద్యం, ఆధునిక ఔషధ శాస్త్రాన్ని వారధిగా చేసుకుని, సంక్లిష్ట గుండె పరిస్థితులను లక్ష్యంగా చేసుకుని మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన దిశలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ బుచ్చి నాయుడు, ఆర్ ప్యాక్ చైర్మన్ డాక్టర్ నరేంద్ర అభినందించారు. గుంటూరుకు చెందిన మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ మాజీ విప్ లింగంశెట్టి ఈశ్వరరావు మనమరాలు చి.శ్రేయ... పారిశ్రామికవేత్త కొసనం రామారావు - శ్రీమతి భారతి దంపతుల కుమార్తె కావడం విశేషం.

## న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లిన జర్నలిస్టుల బృందం



**హనుమాన్ జంక్షన్, జూలై19(వార్తాప్రభ)** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు హనుమాన్ జంక్షన్ కు చెందిన ఆరుగురు సభ్యుల జర్నలిస్టుల బృందం శనివారం న్యూఢిల్లి బయలుదేరి వెళ్ళింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సినవసరం లేదు అంటూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు వెళ్ళడించగా, సుప్రీం తీర్పు వల్ల జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఈ తీర్పును పునఃసమీక్షించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు ఏపీడబ్ల్యూజే నాయకులకు అట్లూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో జర్నలిస్టు సిద్ధమయ్యారు. ఈ మేరకు సుప్రీంకోర్టుకి వెళ్లేందుకు హనుమాన్ జంక్షన్ కి చెందిన పాత్రికేయులు మలిశెట్టి సుబ్రహ్మణ్యం నేతృత్వంలో దరావత్ హరికృష్ణ, మాతంగి కిషోర్, ఎల్ వి ఎస్ రమేష్, తాతా నాగబాబు కంభంపాటి ఫణి లు శనివారం జంక్షన్ నుంచి న్యూడిల్లి బయలుదేరి వెళ్లారు. ఏపీయూడబ్ల్యూజే నాయకులు అట్లూరి రాజశేఖర్, కమ్మవారి ఐక్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ, జర్నలిస్ట్ నల్లగంచు రామకృష్ణ తదితరులు న్యూఢిల్లీ వెళ్లే బృందానికి హనుమాన్ జంక్షన్ బస్టాండ్ లో శుభాకాంక్షలు తెలిపి వీడ్కోలు పలికారు.

## మంత్రి నారా లోకేష్ చొరవతో రహదారులకు మహర్దశ

**-ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణం పనుల పూర్తి -మంగళగిరి -తెనాలి-నారా కోడూరు నాలుగు వరుసల రహదారి పనులు త్వరలోనే ప్రారంభం... -హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు**



**మంగళగిరి:జూలై19(వార్తాప్రభ)** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని రహదారులకు మహర్దశ పట్టింది. గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో ఆనాటి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి నియోజకవర్గంలో పలు రహదారుల నిర్మాణానికి తన వంతు కృషి చేసినా....కాలక్రమేణా గుంతలమయంగా మారిన పలు రహదారులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గుంతలమయంగా మారిన పలు రహదారుల అభివృద్ధికి సుమారు రూ.800 కోట్ల నిధులను కేటాయించింది. అందులో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో పలు రహదారుల అభివృద్ధికి సైతం కూటమి ప్రభుత్వం నిధులను కేటాయించింది. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని రహదారులకు మహర్దశ పట్టడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తోన్నారు. ఇప్పటికే మంగళగిరి -తెనాలి రోడ్, రేవేంద్రపాడు-శృంగారపురం రోడ్, కంఠం రాజు కొండూరు-చిలువూరు రోడ్లతో పాటు దుగ్గిరాల మండలంలోని ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున డొంక రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. కుంచనపల్లి నుంచి వయా వడ్డేశ్వరం కెఎల్ యూనివర్సిటీ మీదుగా రేవేంద్రపాడు సెంటర్ వరకు రోడ్డు నిర్మాణ పనులు చకచకా జరుగుతోన్నాయి.

**మంగళగిరి -తెనాలి-నారా కోడూరు నాలుగు వరుసల రహదారి పనులు త్వరలోనే ప్రారంభం...**

మంగళగిరి- తెనాలి- నారాకోడూరు మధ్య 40.05 కి.మీ రహదారులను నాలుగు వరుసలకు విస్తరణ కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) ను సంబంధిత శాఖల అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం రూ. 1.12 కోట్ల నిధులను కేటాయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, మంగళగిరి నియోజకవర్గం నుంచి నారా లోకేష్ అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించడంతో ఈ ప్రాంత రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. ఏడాది కాలంలోనే ఆయా గ్రామాల మధ్య తారు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు పలు రోడ్ల నిర్మాణాలను సైతం ఇప్పటికే పూర్తి చేయడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.



**నూజివీడు: జూలై 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ మస్తానయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తోందని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. భారతీయ సంస్కృతిలో భాగంగా పూర్వం పెద్దలు వినియోగించిన రీతిలో చేనేత చేతి సంచులు వినియోగించడం ద్వారా ప్లాస్టిక్ ను పూర్తిగా అరికట్టవచ్చన్నారు. పూర్వికులు నేటి తరానికి అందించిన పరిపూర్ణమైన పర్యావరణం ముందు తరాలకు అందించడం నేటి తరంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలన్నారు. అందుకోసం తొలుత ప్లాస్టిక్ ను వినియోగించడం ఆపివేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, వేడుకలు, పండుగ రోజులు, తల్లిదండ్రులు, పెద్దల పేరిట మొక్కలు పెంచి పరిరక్షించవలసిన బాధ్యత చేపట్టాలన్నారు. ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భముగా నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో స్థానికులకు నేత సంచులను పంపిణి చేశారు.

## బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలిగా శివపార్వతి



**కంకిపాడు జులై 19 (వార్తా ప్రభ, ప్రతినిధి)**విజయవాడ జాతీయ కార్యాలయం నందు జాతీయ బిసి సంక్షేమ సంఘం పెనమలూరు నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలుగా అన్నవరపు శివపార్వతిని ఏకగ్రీవంగా ఎన్నిక చేసి ఈ మేరకు సంఘం అధ్యక్షులు లాక వెంగళరావు యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నేను చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్షురాలిగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. బీసీ సంఘం సంక్షేమానికి నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గోనుగుంట్ల ఎల్లమందరావు, మల్లీ బాబు, మల్లికార్జునరావు, మోహనరావు, చింతల కృష్ణ, అమర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 7న గోవాలో ఓబీసీ జాతీయ మహాసభ

***బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి***



**హైదరాబాద్, జులై 19 (వార్తా ప్రభ, ప్రతినిధి)** వచ్చేనెల ఆగస్టు 7న గోవా రాష్ట్రంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జాతీయ ఓబీసీ మహాసభను పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు దేశంలో మొదటిసారి మండల కమిషన్ సిఫార్సులైనా ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27% రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్టు స్వర్గీయ మాజీ ప్రధాని వీపీ సింగ్ ప్రకటించిన ఆగస్టు 7 రోజున ప్రతి సంవత్సరం దేశంలోని అన్ని బిసి ఉద్యమ శక్తులను వ్యక్తులను కలుపుకొని జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు పదవ సారి జరిగే ఈ జాతీయ ఓబీసీ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి పది వేల మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారని, ఈ ఈ మహాసభకు దేశంలోని అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలను, ఓ బి సి జాతీయ నాయకులను ఆహ్వానించినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఉదయం 10 గంటలకు గోవా రాష్ట్రంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఈ మహాసభకు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున కదిరి రావాలని ఆయన పిలుపునిచ్చారు

ఈ మహాసభలో జాతీయస్థాయిలో ఓబీసీలు ఎదుర్కొంటున్న డిమాండ్లపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు

## 'పెనుగొండలో గంజాయి విక్రయాలు'

**పెనుగొండ జులై 19 (వార్తా ప్రభ, ప్రతినిధి)** పెనుగొండ శివారులోని చెరుకువాడలో గంజాయి విక్రయాలు జరుగుతున్నట్టు తనకు సమాచారం వచ్చిందని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శనివారం తెలిపారు. ఈ నేపథ్యంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను కఠినంగా ఎదుర్కోవాలని ఎస్ఐ గంగాధర్‌కు ఆయన ఆదేశాలు జారీ చేశారు. గంజాయి అమ్మే వారెవ్వరినైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు.